ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ఆదివారం 07 జూలై 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 109 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు గోల్కొండ బోనాలు

భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



# ముగిసిన సీఎంల స్థాయి భేటీ

**విభజన సమస్యలపై రెండు కమిటీల ఏర్పాటు**
**మంత్రులతో ఒకటి, అధికారులతో మరోటి ఏర్పాటు**
**అనేక అంశాలతో పాటు, ఐదుగ్రామాల విలీనంపై చర్చలు**
**విభజన అంశాలపై రోడ్ మ్యాప్ ఖరారు**
**మరోమారు భేటీకి ఇరు రాష్ట్రాల సీఎంల అంగీకారం**





**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
విభజన సమస్యల పరిష్కారమే అజెండాగా హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంటలపాటు సాగిన భేటీలో పది కీలక అంశాలపై ముఖ్యమంత్రులు చర్చించారు. సమస్యల పరిష్కారానికి మంత్రులతో ఒక కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని నిర్ణయించినట్టు సమాచారం. ముఖ్యంగా ఇరు రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలగకుండా పరిష్కారాలు ఉండాలని సమావేశంలో నిర్ణయించారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై ఇద్దరు ముఖ్యమంత్రులు అధికారుల సూచనలు తీసుకున్నారు. న్యాయపరమైన చిక్కులపై కూడా చర్చించారు. షెడ్యూల్ 10లోని అంశాలపైనే ప్రధానంగా చర్చ జరిగింది. నిర్ణీత వ్యవధిలో సమస్యలు పరిష్కరించుకోవాలనే ఏకాభిప్రాయానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు వచ్చినట్టు తెలిసింది.తెలంగాణ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, సీఎస్ శాంతి కుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్దన్‌రెడ్డి, కందుల దుర్గేష్, సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్, ఇతర అధికారులు హాజరయ్యారు.ప్రధానంగా చర్చించిన అంశాల్లో ఇవి ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు. విభజన చట్టంలో పేర్కొనని సంస్థల ఆస్తుల పంపకాలు. ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు. పెండింగ్ విద్యుత్తు బిల్లులు, విదేశీ రుణసాయంతో ఉమ్మడి రాష్ట్రంలో 15 ప్రాజెక్టులు నిర్మించారు.

# నియోజకవర్గానికో నాలెడ్జ్ సెంటర్

**యువతకు స్కిల్ శిక్షణ కోసం ఏర్పాటు**
**బడ్జెట్ సన్నాహక సమావేశంలో డిప్యూటి సిఎం**
**సీతక్కతో కలసి సమీక్షించిన భట్టి విక్రమార్క**
**మిషన్ భగీరథ నిధుల దుర్వినియోగంపై ఆరా**
**ప్రతి ఆవాసానికి మంచినీరు అందించాలని ఆదేశాలు**



**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. ఇసచివాలయంలో మంత్రి సీతక్కతో కలిసి బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారన్నారు.

# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

**తలలు పట్టుకుంటున్న బిఆర్ఎస్ నేతలు**
**ఎవరు పార్టీ వీడుతారో అర్థం కాని పరిస్థితి**
**సైలెంట్‌గా చేరిపోయిన బండ్ల కృష్ణమోమన్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఊహించని పరిణామాలే చోటుచేసుకుంటున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కీలక నేతలు ఎప్పుడు గులాబీ కండువా తీసేసి.. కాంగ్రెస్ కండువా కప్పుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఇప్పటికే ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కారు దిగి హస్తం గూటికి చేరడం.. మరో ఆరుగురు ఎమ్మెల్యేలు రెడీగా ఉన్నారనే వార్తలతో పార్టీ పరిస్థితి ఏంటనేది హైకమాండ్‌కే తెలియక తలలు పట్టుకుంటోంది..! ఈ క్రమంలో గద్వాల ఎ మ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా సిఎం రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే మూకుమ్మడిగా కాకుండా ఒకకొక్కరుగా పార్టీని వీడడం అర్థం కావడం లేదు.
సరిగ్గా ఈ క్రమంలోనే తెలంగాణ భవన్ వేదికగా జరుగుతున్న బీఆర్ఎస్ కీలక సమావేశానికి పార్టీ సీనియర్ ఎమ్మెల్యేలు

# కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**బండ్లను కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్**



# ప్రభుత్వ సలహాదారుగా కెకె

**కేబినేట్ ర్యాంక్ కల్పిస్తూ ఉత్తర్వులు**

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
మాజీ ఎంపీ, సీనియర్ నేత కే.కేశవరావు ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయనకు కేబినెట్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. బీఆర్ ఎస్ పార్టీలో సీనియర్ లీడర్ గా, కేసీఆర్ కు సన్నిహితుడిగా కొనసాగిన కేకే .. ఈ మధ్యే ఎఐసిసి చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.



# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

**ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు**
**23న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలా సీతారామన్**
**వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు**




**న్యూఢిల్లీ,జూలై6(అక్షరం న్యూస్):**
సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన వేళ..ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం

## హామీల అమలులో
# రేవంత్ విఫలం

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శ**



## పౌరసరఫరాల
# అక్రమాలపై నజర్

**పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా**



# ముగిసిన సీఎంల స్థాయి భేటీ

వాటి అప్పుల పంపకాలు. ఉమ్మడి సంస్థలకు చేసిన ఖర్చుకు చెల్లింపులు. హైదరాబాద్‌లో ఉన్న మూడు భవనాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించే అంశం. లేబర్ సెస్ పంపకాలు. ఉద్యోగుల విభజన అంశాలు చర్చకు వచ్చాయి. మంత్రుల, అధికారుల కమిటీ వీటిపై చర్చించనుంది. హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వేదికగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ప్రారంభమైంది. రేవంత్ ఎలా ఉన్నావంటూ చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. కొద్దిసేపు ఇద్దరు నేతలు మాట్లాడుకున్న తర్వాత సమావేశం ప్రారంభమైంది. ప్రస్తుతం అధికారుల సమక్షంలో విభజన చట్టంలో అంశాలు, ఆస్తుల పంపకంపై చర్చించారు. ఇద్దరు సీఎంల భేటీలో దీర్ఘకాలంగా పరిష్కారం కానీ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఏపీ కొన్ని డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం ముందు పెట్టగా.. తెలంగాణ కొన్ని డిమాండ్లను ఏపీ ప్రభుత్వం ముందు పెడుతోంది. కొన్ని అంశాల్లో మాత్రం ఏకాభిప్రాయం వచ్చే అవకాశం కనిపించడం లేదు. ముఖ్యంగా విలీన గ్రామాల విషయంలో చర్చించినట్లు తెలుస్తోంది. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడటానికి ముందు భవిష్యత్తులో పోలవరం ప్రాజెక్టుకు ఎటువంటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఏడు మండలాలను ఏపీలో కలపాలని చంద్రబాబునాయుడు కోరగా.. కేందప్రభుత్వం సుముఖంగా స్పందించి.. ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసింది. ఆ నిర్ణయాన్ని అప్పటి తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకించింది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కూడా విలీన మండలాలను తెలంగాణలో కలపాలని కోరుతోంది. ఇది పక్కనపెడితే మిగిలిన అంశాల్లో ఎక్కువ అంశాలకు ఈ సమావేశంలో పరిష్కారం దొరికే అవకాశం ఉంది. ఈక్రమంలో ఆర్థికపరమైన అంశాలపై ఏవిధమైన చర్చ జరుగు తుందనేది ఆసక్తిగా మారింది.వీటితో పాలు ఏపీ, తెలంగాణ మధ్య వివాదం నెలకొన్న విద్యుత్ బకాయిల అంశంపై మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చించారు. పదేళ్లుగా పరిష్కారం కాని విభజన హామీలు, ఆస్తుల పంపకానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. ప్రజా భవన్‌లో సమవేశమైన తెలుగు రాష్ట్రాల సీఎంలు రెండు గంటలపాటు చర్చలు జరిపారు. మరోసారి భేటీ కావాలని ఇద్దరు నేతలు నిర్ణయించారు. ప్రధానంగా భద్రాచలం నుండి ఏపీలో కలిపిన ఏడు మండలాల్లోని 5 గ్రామాలను తమకు తిరిగి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ విషయంలో చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. భద్రాచలం పట్టణానికి అనుకుని ఉన్న ఎటపాక,
కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, గుండాల, పురుషోత్తపట్నం పంచాయతీలను..తిరిగి తెలంగాణలో కలపాలన్న డిమాండ్ ఎప్పటి నుండో వినిపిస్తుంది. ఈ గ్రామాల విలీనంతో భద్రాచలం పట్టణ అభివృద్ధికి అవకాశం ఉంటుందని చెబుతోంది. అయితే ఓ రాష్ట్రంలోని గ్రామాలను వేరే రాష్ట్రంలో కలపాలంటే.. కేంద్ర అనుమతి తప్పనిసరి. కేంద్ర హోంశాఖకు లేఖ రాయాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజాభవన్ భేటీలో విభజన సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ఖరారు చేశారు ఇరువురు ముఖ్యమంత్రులు. రాష్ట్ర ప్రయోజనాలపై రాజీపడకుండా ఉమ్మడి అజెండాపై కలిసిపని చేయాలని రెండు రాష్ట్రాలు మొదటి నుంచి భావిస్తున్నాయి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉమ్మడిగా ప్రయత్నిం చాలని, ఎగువ రాష్ట్రాలతో నీటి వాటాలపై కలిసి పోరాడేలా ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని నిర్ణయించారు. ఉమ్మడి ఏపీ విభజన జరిగి పదేళ్లు పూర్తయినా కూడా.. అనేక కీలకాంశాలు ఇంకా పెండింగ్‌లో ఉండిపోయాయి. అధికారుల స్థాయిలో కొన్నిసార్లు చర్చలు జరిగినా చాలా విషయాలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా ఉమ్మడిగా తొమ్మిది ఎజెండా అంశాలను ఖరారు చేశారు. ఈ ఎజెండాలో రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో చేర్చని సంస్థల ఆస్తుల పంపకాలు, ఏపీ ÷నాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, పెండింగ్ విద్యుత్తు బిల్లులు, విదేశీ రుణ సాయంతో నిర్మించిన ప్రాజెక్టుల ఆస్తులు-అప్పుల పంపకాలు, ఉమ్మడి సంస్థలకు చేసిన చెల్లింపులు, లేబర్ సెస్ పంపకాలు, ఉద్యోగుల విభజన అంశాలపై చర్చించారు.



# నియోజకవర్గానికో నాలెడ్జ్ సెంటర్

ఫీజు రీయింబ్స్‌మెంట్ పథకం అందుబాటులోకి వచ్చాకి వేలాది మంది బీటెక్ పూర్తి చేసి స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో
కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. తెలంగాణ డ్రింకింగ్ వాటర్ సప్లై కార్పొరేషన్‌తో అన్ని ఆవాసాలను అనుసంధానం చేయాలని మంత్రి సీతక్క కీలక ఆదేశాలు జారీ చేశారు. మిగిలిపోయిన అన్ని ఆవాసాలకు రక్షిత మంచి నీరు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. అడవుల్లో నివసించే ప్రజలకు సైతం కుళాయి నీళ్లు అందించాలని ఆదేశించారు.అడవుల్లో విద్యుత్ లైన్లు వేసేందుకు కేంద్ర అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని, అడవుల్లో ఉన్న ఆవాసాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి బోర్ల ద్వారా తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. నీటి సోర్స్ పాయింట్లు దగ్గర్లో ఉండేలా చూసుకోవాలన్నారు. గ్రామపంచాయతీల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను ప్రతి 15 రోజులకు శుభ్ర పరచాలని సూచించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న తాగునీటినీ వినియోగించే విధంగా ప్రజలకు నమ్మకం కలిగించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కాగా.. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ బడ్జెట్ ప్రతిపాదనలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి సీతక్క అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ ఆర్థిక సంవత్సరానికి అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు నివేదించారు. ఈ ఆర్థిక సంవత్సరానికి 51 వేల కోట్ల బడ్జెట్‌ను పీఆర్ అండ్ ఆర్డీ ప్రతిపాదించింది. గత బడ్జెట్లో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.23 వేల కోట్లు కేటాయింపులు జరిగాయని తెలిపారు. చేయూత కింద పింఛన్ల మొత్తాన్ని పెంచాలని పీఆర్ అండ్ ఆర్డీ అధికారులు ప్రతిపాదనలు పంపించారు. చేయూత పథకం కోసం 22 వేల కోట్లు అవసరం అవుతాయని అంచన వేశారు. ప్రస్తుతం ఆసరా పెన్షన్ల కోసం రూ. 12 వేల కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందన్నారు. గ్రామీణ రహదారుల బ్జడెట్‌ను రెట్టింపు చేయాలని ప్రతిపాదించారు. మహిళా స్వయం సంఘాల లోన్ బీమా, ప్రమాద బీమా కోసం అవసరమైన నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు

డుమ్మా కొట్టడం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశం అవుతోంది. అసలే మరో ఆరుగురు గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి రంగం సిద్ధం చేసుకున్నారనే వార్తల నేపథ్యంలో భేటీ జరగడం.. ఈ సమావేశానికి కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే అనుమానాలకు తావిచ్చినట్లయ్యింది. తొలిరోజు సమావేశానికి రాలేదు సరే.. రెండో రోజు కూడా హాజరుకాకపోవడంతో పార్టీ మార్పు పక్కా అనే వార్తలు గుప్పుమంటున్నాయి. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం జరుగనున్న నేపథ్యంలో అనుసరించాల్సిన వ్యూహాలపై శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో వేదికగా కీలక సమావేశం నిర్వహించడం జరిగింది. అయితే.. ఈ సమావేశానికి పలువురు ఎమ్మెల్యేలు హాజరుకాకపోగా శనివారం జరిగన కౌన్సిల్ సమావేశానికి రాకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. కౌన్సిల్ భేటీకి ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, ప్రకాష్ గౌడ్, మహిపాల్ రెడ్డి డుమ్మా కొట్టారు. కౌన్సిల్ భేటీకి కచ్చితంగా హాజరుకావాలని అధిష్ఠానం నుంచి ఎమ్మెల్యేలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ హాజరుకాకపోవడం గమనార్హం. దీంతో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు ఏమయ్యారు..? బీఆర్ఎస్‌కు బై బై చెప్పడానికి రంగం సిద్ధం చేసుకున్నారా..? లేకుంటే మరేదైనా కారణాలతో డుమ్మా కొట్టారా అనేది తెలియట్లేదు.రాష్ట్ర రాజధాని పరిధిలో బీఆర్ఎస్‌కు 14 మంది ఎమ్మెల్యేలున్నారు. వీరిలో ఏడుగురు శక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సమావేశానికి రాలేదు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 24 నియోజక వర్గాలకుగాను 16 బీఆర్ఎస్ గెలుచుకుంది. కండువాల మార్పిడి సీజన్ నడుస్తోన్న సమయంలో ఒకరోజు ముందు సమాచారమిచ్చి మరీ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ మీటింగ్‌కు హైదరాబాద్‌లోనే ఉండి కూడా కొందరు ఎమ్మెల్యేలు రాకపోవడం పార్టీ మారుతారనే వార్తలకు బలం చేకూరుతోంది. నిన్నటి సమావేశానికి.. తలసాని శ్రీనివాస్‌యాదవ్ (సనత్‌నగర్), పద్మారావు (సికింద్రాబాద్), ప్రకాష్‌గౌడ్ (రాజేంద్రనగర్), సుధీర్‌రెడ్డి(ఎల్‌బీనగర్), మాగంటి గోపినాథ్(జూబ్లీహిల్స్), ముఠా గోపాల్ (ముషీరాబాద్), కాలేరు వెంకటేష్(అంబర్‌పేట) హాజరయ్యారు. అయితే.. అరెకపూడి గాంధీ(శేరిలింగంపల్లి), మాధవరం కృష్ణారావు(కూకట్‌పల్లి), బండారి లక్ష్మారెడ్డి(ఉప్పల్), మర్రి రాజశేఖర్‌రెడ్డి(మల్కాజ్‌గిరి), కేపీ వివేకానందగౌడ్ (కుత్బుల్లాపూర్), సబితా ఇంద్రారెడ్డి(మహేశ్వరం), గూడెం మహిపాల్‌రెడ్డి (పటాన్‌చెరు)లు రాలేదు. దీంతో ఇవాళ అయినా.. కౌన్సిల్‌కు వస్తారనుకుంటే రాకపోవడంతో ఏదో తేడా కొడుతోందనే మాటలు గట్టిగా వినిపిస్తున్నాయి.

## నేడు గోల్కొండ బోనాలు

**భారీగా పోలీసు బందోబస్తు**
**బోనాల ఏర్పాట్లకు మంత్రుల నిధులు విడుదల**
**ఆలయాలకు చెక్కులు పంపిణీ చేసిన మంత్రులు**

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
తెలంగాణలో ఆషాఢ బోనాల పండుగను ఎంతో భక్తితో చేసుకుంటారు. ఆదివారం గోల్కొండ బోనాలతో పండగలు ప్రారంభం అవుతాయి. తరవాత సికిందరాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనమెత్తుతారు. తరవాత పాతబస్తీ లాల్‌దర్వాజ అమ్మవారి బోనాలు వరుస ఆదివారాల్లో జరుగుతాయి. గోల్కొండ బోనాల జాతర ఆదివారం నుంచి ప్రారంభం కానుంది. కోటలోని అమ్మవారికి తొలి బోనం సమర్పించడంతో ప్రారంభమయ్యే ఈ వేడుక సిటీలో దాదాపు నెల రోజుల పాటు జరగనుంది. కోటలోని అమ్మవారికి తొ÷-టటెల, ఫలహార బండ్ల ఊరేగింపులు, రంగం, బలిగంప ఊరేగింపు వంటి వాటితో నగర వీధులు కోలాహలంగా మారనున్నాయి. ఈ నెల 14న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి, 21న లాల్ దర్వాజ శ్రీ సింహవాహిని అమ్మవారికి యాత్రికులు బోనాలు సమర్పిస్తారు. తిరిగి గోల్కొండ కోటలో బోనాల సమర్పణతో వేడుక ముగియనుంది. జాతర ప్రారంభ సూచికగా జగదాంబిక అమ్మవారి ఆలయ మార్గంలోని మెట్లకు స్థానికులు శుక్రవారం పూజలు చేశారు. సిటీలో అత్యంత వేడుకగా జరిగే బోనాల జాతర కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెప్పారు. సిటీలోని అమ్మవారి ఆలయాలను అందంగా ముస్తాబు చేసినట్లు వెల్లడించారు. సంబరాలు ప్రశాంతంగా జరిగేలా పలు సెన్సిటివ్ ఏరియాలలో బలగాలను మోహరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఆషాడ మాసంలో బోనాల శోభతో రాష్ట్రమంతట కూడా అమ్మవారి ఆలయాల్లో ఆదివారం, గురువారం బోనాలను సమర్పిస్తారు. ఈ నేపథ్యంలో ఈసారి కూడా బోనాల పండుగ ఆదివారం జులై 7 నుంచి ప్రారంభంకానుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రాష్ట్ర, దేశ వ్యాప్తంగా నిలిచేలా ఉత్సవాలు నిర్వహించాలని సీఎం ఆదేశించారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం బేగంపేట హోటల్ హరితా టూరిజం ప్లాజాలో ఆషాఢ మాసం బోనాల దశాబ్ద ఉత్సవాలు 2024కి సంబంధించిన దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. దశాబ్ది ఉత్సవాల వేళ బోనాలను పటిష్టంగా నిర్వహిస్తామని మంత్రి సురేఖ తెలిపారు. తమకు ఇప్పుడు కలిసి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి అందరికీ ఆషాఢ మాస బోనాల ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రమంతా సమృద్ధిగా వర్షాలు పడి, మంచి పంటలు పండాలని ప్రజలంతా సంతోషాలతో ఉండలని అమ్మవారిని కోరుకుంటున్నామన్నారు. జూలై 7వ తేదీ నుండి గోల్కొండ బోనాలతో ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. తెలంగాణ ఆషాఢ మాస దశాబ్ది బోనాల ఉత్సవాలను ఘనంగా జరపడానికి ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అధికారులను, స్థానిక దేవాలయాల కమిటీలను సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలు విజయవంతం అయ్యేలా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఎన్ని ఏర్పాట్లు చేసినా ఉత్సవాల విజయవంతానికి హైదరాబాద్ ప్రజల సహకారం కావాలని అన్నారు. ఏ విధమైన సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరుపున అధికారులను ఆదేశించామన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ఉత్సవాలను విజయవంతం చేయడానికి అందరూ భాగస్వామ్యం కావాలని చెప్పారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి అదనపు నిధులు తీసుకొచ్చారన్నారు. నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఇదిలావుంటే ఆషాడమాసంలో గ్రామదేవతలను పూజించే సంప్రదాయం విస్తృతంగా కనపిస్తుంది. ముఖ్యంగా గ్రామాల్లో ఈ సంప్రదాయాలు ఎక్కువగా కనిపిస్తాయి. బోనాల విషయానికొస్తే సికింద్రాబాద్, హైదరాబాద్ తో పాటూ తెలంగాణ వ్యాప్తంగా,రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఉండే హిందువులు జరుపుకుంటారు. భాగ్యనగరంలో బోనాలంటే ఆ కళే వేరు. దీన్నే ఆషాడం జాతర అనికూడా పిలుస్తారు. 1869లో జంట నగరాలలో ప్లేగువ్యాధి వ్యాపించినప్పుడు అమ్మవారి ఆగ్రహానికి గురయ్యామని భావించిన ప్రజలంతా అమ్మను శాంతింపజేసేందుకు ఈ పండుగ చేయడం ప్రారంభించారు. ఈ ఉత్సవం ముందుగా గోల్కొండలో కొలువై ఉన్న మహంకాళీ ఆలయం నుంచి ప్రారంభమై సికింద్రాబాద్, పాతబస్తీ ఆలయాల్లో వరుసగా జరుగుతుంది. ఈఉత్సవాల వేడుకల్లో ప్రధానమైనవి 8 అంగాలు.. ఘటోత్సవం, బోనాలు సమర్పించడం మొదలు.. రంగం, నిమజ్జనం వరకు ఉంటాయి. ప్రత్యేకమైన ఘటం (కలశం)లో అమ్మవారిని ఆవాహనచేసి ఊరేగింపుగా తీసుకెళతారు. బోనాలు ప్రారంభమైన మొదటి రోజు( జులై 7నుంచి) నుంచి పద్నాలుగో రోజు వరకూ ప్రతి రోజూ రెండు పూటలా అమ్మవారు కలశం రూపంలో నగరాల్లో, ఊర్లలో తిరుగుతూ భక్తుల నుంచి పూజలందుకుంటుంది. ఘటం అంటే కళశం నగరవీధులగుండా ఉరేగింపుగా తీసుకెళతారు. ఈ ఘటంపై అమ్మవారి రూపాన్ని చిత్రీకరిస్తారు. ఆలయ పూజారి ఒళ్లంతా పసుపు పూసుకుని ఘటాన్ని ఊరేగిస్తారు.. బోనం అంటే భోజనం..అనుక్షణం కాపాడే శక్తి స్వరూపిణికి కృతజ్ఞతా పూర్వకంగా సమర్పించే ఆహారం. ఎవరెవరు ఎలాంటి మొక్కులు తీర్చుకుంటామని మొక్కుకున్నారో అవన్నీ అమ్మకు చెల్లిస్తారు. ముఖ్యంగా చక్కెరపొంగలి, బెల్లపు పొంగలి, కట్టెపొంగలి, పసుపు అన్నం ఇలా వివిధ రకాల ఆహారాన్ని సమర్పిస్తారు. ఇల్లు వాకిలి శుభ్రంచేసి , తలకు స్నానం ఆచరించి, నూతన వస్త్రాలు ధరించి ..నైవేద్యం తయారు చేస్తారు. పసుపు, కుంకుమ, వేపాకులతో అలంకరించిన పాత్రలో అన్నాన్ని ఉంచి దానిపై మూతపెట్టి దీపం వెలిగించి..గుంపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకుంటారు. సర్వ రోగనివారిణి అయిన వేపాకులను ఎన్నో ఔషధ గుణాలున్న పసుపునీటిలో ముంచి అమ్మవారికి సమర్పించే ఆచారాన్నే వేపాకు సమర్పించడం అంటారు. వానాకాలం మొదలైన సందర్భంగా వ్యాపించే క్రిమికీటకాలను తరిమికొట్టేందుకు క్రిమినాశినిగా వేపాకు ఉపయోగపడుతుంది... పైగా అమ్మవారికి అత్యంత ప్రీతికరమైన వృక్షం కూడా ఇదే. బోనాలు జరుపుకునే రోజు భక్తులంతా..నియమ నిష్టలతో తయారు చేసిన నైవేద్యాలను తీసుకొచ్చి బండ్లలో పెట్టిన తర్వాత ఆ బండి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేస్తుంది. దీనినే ఫలహారబండి ఉత్సవం అంటారు. పోతురాజు అంటే ఏడుగురు అమ్మవార్లకు సోదరుడు. బోనాలు పండుగలో పోతురాజులే ప్రత్యేక ఆకర్షణ. ప్రతి బస్తీనుంచి పోతురాజు అమ్మవారి ఆలయం వరకూ విన్యాసాలు చేసుకుంటూ వెళతారు. కాళ్ళకి గజ్జెలుకట్టి, ఒళ్ళంతా పసుపు పూసుకుని, పసుపు నీటిలో ముంచిన ఎర్రటి వస్త్రాన్ని ధరించి...కళ్లకు కాటుక, కుంకుమతో పెద్ద బొట్టు, నడుముకు వేపాకు చుట్టి..పసుపు రంగు కొరటా ఝుళిపించి నాట్యం చేస్తూ ఫలహారం బండి ముందు నడుస్తాడు.
రంగం: బోనాలలో చివరి రోజు జరిగే ముఖ్యమైన ఘట్టం రంగం. అమ్మవారి సన్నిధికి ఎదురుగా ముఖమంటపంలో ఉన్న మాతంగీశ్వరి ఆలయంలో అమ్మవారికి ఎదురుగా ఓ స్త్రీ మట్టి కుండ మీద నిలబడి భవిష్యవాణి చెబుతుంది. దేశ రాజకీయం, వ్యవసాయం, వ్యాధులు, ప్రకృతి వైపరీత్యాల గురించి అమ్మవారు భవిష్యవాణి చెబుతుంది. రంగం ముగిసిన మర్నాడు పోతురాజులు అమ్మవారి సన్నిధిలో భక్తితో
తాండవం చేస్తారు. ఆ సందర్భంలో సొరకాయ, ఎర్ర గుమ్మడికాయ వంటి కూరగాయల్ని పగుల గొట్టి అమ్మవారికి బలి ఇస్తారు. అప్పట్లో జంతువులను బలిచ్చేవారు.బలిచ్చే కార్యక్రమం అయిపోయిన తర్వాత అమ్మవారి చిత్రపటాన్ని అలంకరించి కలశాలతో పాటూ ఏనుగుపై ఎక్కించి మంగళవాయిద్యాల మధ్య ఊరేగించి నిమజ్జనం చేస్తారు

# కాంగ్రెస్‌లో చేరిన మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవని బీఆర్ఎస్ కు వరుస షాకులు తగులుతున్నాయి. మొన్న ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ చేరగా... తాజాగా మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డిల సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. కాంగ్రెస్ లోకి బండ్ల చేరికతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క అలంపూర్ స్థానం మినహా బీఆర్ఎస్ ఖాళీ అయ్యింది. అలంపూర్ నుండి విజయుడు బీఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఏడురుగు ఎమ్మెల్యేలు చేయిని అందిపుచ్చుకున్నారు.

# హామీల అమలులో రేవంత్ విఫలం

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. కే. కేశవరావుతో కాంగ్రెస్ పార్టీ రాజీనామా చేయించిందని.. మరి బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఎందుకు రాజీనామా చేయించడం లేదని ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపులను చేపట్టవద్దని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టుకోలేదా.. మరి ఇతర పార్టీ ఎమ్మెల్యేలను ఆ పార్టీలోకి ఎలా చేర్చుకుంటున్నారని ప్రశ్నించారు. శనివారం బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహారంపై ప్రజలు ఆలోచన చేసున్నారని అన్నారు. గ్రూప్ 1 నిరుద్యోగులు ఆందోళన చేస్తున్న ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కి పెద్దగా తేడా ఏం లేదని అన్నారు. ఆరు గ్యారంటీలు అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాను డైవర్ట్ చేస్తుందని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సలహాదారుగా కెకె

తర్వాత రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కేకే కూతురు జిహెచ్ఎంసి మేయర్ గా ఉన్న గద్వాల్ విజయలక్ష్మి కూడా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే. కెకె రాజ్యసభ ఎంపీగా తన పదవీకాలం ఇంకా రెండేండ్లు మిగిలి ఉండగానే రాజీనామా చేశారు. తాను బీఆర్ఎస్ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికయ్యానని... ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశాను అని తెలిపారు. 2026 ఏప్రిల్ 9 వరకు రాజ్యసభ ఎంపీగా కేకే పదవీకాలం ఉంది. బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్‌గా పని చేసిన కేకే..జూలై 3న కాంగ్రెస్‌లో చేరారు. గతంలో కాంగ్రెస్ లోనే సుదీర్ఘకాలం ఉన్న ఆయన.. పీసీసీ చీఫ్‌గా పని చేశారు. తిరిగి కాంగ్రెస్‌లో చేరడంతో సిఎం ఆయనకు సలహాదారు పదవిని కట్టబెట్టారు.

## 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.
పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు బడ్జెట్ సమర్పణ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారంనాడు ప్రకటించారు. జూలై 22వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై ఆగస్టు 12వ తేదీతో ముగుస్తాయని,బడ్జెట్ సమావేశాల రెండో రోజైన జూలై 23న కేంద్రబడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి తెలిపారు. భారత ప్రభుత్వం సిఫారసుల మేరకు పార్లమెంటుబడ్జెట్ సమావేశాలు జరిపేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌ను జూలై 23వతేదీన లోక్‌సకు సమర్పిస్తాం' అని రిజిజు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ ఇదే కావడం విశేషం. ఈసారి బడ్జెట్‌లో పలు చారిత్రక నిర్ణయాలు తీసుకోనున్నారనే అంచనాలు కూడా బలంగానే ఉన్న నేపథ్యంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టే బడ్జెట్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పౌరసరఫరాల అక్రమాలపై నజర్

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్ఠం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా
వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

## ఇక ఏటా రెండుసార్లు టెట్

**హైదరాబాద్,జూలై6(అక్షరం న్యూస్):**
: టీచర్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులకు టీ సర్కార్ వెసులుబాటు కల్పించింది. ఇప్పటినుంచి ఏడాదికి రెండుసార్లు టెట్ (టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ) నిర్వహిస్తామని తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారంగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి ఏడాది జూన్ లో ఒకసారి, డిసెంబర్ లో ఒకసారి టెట్ పరీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఒక అభ్యర్థి ఎన్నిసా÷-లంల్గ÷నా టెట్ ఎగ్జామ్ రాసుకోవచ్చని ఉత్తర్వుల్లో తెలియజేసింది. టెట్ పరీక్ష పాస్ అయిన వారు మాత్రమే డీఎస్సీ రాసేందుకు అవకాశం కల్పించనున్నారు. టెట్ మార్కులను డీఎస్సీలో వెయిటేజీగా ఇవ్వనున్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి...

**సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి**

**ఆరోగ్య కేంద్రంలో ఓ పి పెంచాలి**

**వైద్యులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలి**

**మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్...**





**మహబూబాబాద్ /గార్ల /జులై 6/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రజా పరిషత్ స్కూల్, గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికలు) అంగన్వాడి కేంద్రం, ఆయుర్వేద వైద్యశాల, ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వర్షాకాలం నేపద్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో ఓపి పెంచాలని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యాబోధనలు అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.వారికి కావలసిన వసతులు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, విద్యుత్ నిరంతరం అందేలా చూడాలని, డిజిటల్ విద్యా బోధనలు కంప్యూటర్స్ ల్యాబ్ ద్వారా నిర్వహించాలని, నిత్యం మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని, వసతి గృహాల్లో ఉండే బాలికల రక్షణ నిమిత్తం నిత్యం పర్యవేక్షించాలని, ఆయుర్వేద వైద్యశాల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు బలవర్ధకమైన పౌష్టిక ఆహారం అందిస్తూ, ప్రైమరీ విద్యను వారికి అర్థమయ్యే రీతిలో బోధించాలని, ఉపాధ్యాయుల హాజరు పట్టిక వివరాలను పరిశీలించి, ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థిని ,విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా బడికి హాజరు అయ్యేలా చర్యలు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విరాజిత, సహాయ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి సత్యవతి, ఉపాధ్యాయులు వహీద్, ఉప్పలయ్య, తహసిల్దార్ సునీల్ రెడ్డి, ఎంపీఓ విజయలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# ఇందిరా నగర్‌లో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్? డాగ్స్?ను**

**కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగం**





**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఇందిరా నగర్ లో రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ, అదేశాల మేరకు, శనివారం ఉదయం గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్ పర్యవేక్షణలో రామగుండం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీ లో ఇండ్లలలో తనిఖీలు నిర్వహించి కాలనీ వాసులతో ఏ సి పి మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ.... ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని , గ్రామంలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, యువత చెడు అలవాట్లకు గంజాయి, మద్యం, డ్రగ్స్ లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీ లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకరావాలని లేదా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్, వాట్సాప్ కాల్స్ లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువ త్రాలను కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు. కాలనీ లో మరింత స్వీయ రక్షణ కొరకు సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాల లో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.యువత గంజాయి, డ్రగ్స్ కు బానిసలుగా మారకుండా కఠిన చర్యలు తీసికోవడం జరుగుతుంది. ఈ క్రమంలో మత్తు పదార్థాల కట్టడికి తొలిసారి నార్కోటిక్? ?(మత్తు పదార్థాలను గుర్తించుటకు శిక్షణ పొందిన) డాగ్స్ ను కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో వినియోగించడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, గోదావరిఖని ఎస్ఐ లు సమయ్య, శ్రీనివాస్, సుగుణకర్, గోదావరిఖని టూ టౌన్ ఎస్ఐలు సనత్ రెడ్డి, వెంకటేష్ మరియు పోలీస్ సిబ్బంది, కాలనీ ప్రజలు హాజరైనారు.

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ సేవలు చిరస్మరణీయం

**పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్...**



**మెదక్ బ్యూరో/పెద్ద శంకరంపేట్ జులై 06(అక్షరం న్యూస్)...**

జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని. పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు... శనివారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కోణం విఠల్ మాట్లాడుతూ అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భరతమాత ముద్దుబిడ్డ అని ఆయన గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ . ఎర్ర శ్రీహరి.. సాయిలు.. బుగుడాల కృష్ణ .. వడితే సుభాష్.. తదితరులు పాల్గొన్నారు...

## రేషన్ షాపులకు బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి, జూలై-6 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్ పరిధిలో పెండింగ్ ఉన్న రేషన్ షాపులకు బియ్యాన్ని త్వరగా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం బస్టాండ్ సమీపంలో ఉన్న పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద కలెక్టర్ స్టాక్ రిజిస్టర్, ఇష్యూ రిజిస్టర్, గూడ్స్ రిజిస్టర్ రికార్డులను, ఆన్ లైన్ రికార్డులను, వెయింగ్ యంత్రాల రిసిప్ట్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు బియ్యం సరఫరా చేసే విధానాన్ని కలెక్టర్ ఆరా తీశారు. పెద్దపల్లి ఎం.ఎల్.ఎస్ పాయింట్ పరిధిలో పెద్దపల్లి, రామగుండం, ధర్మారం, పాలకుర్తి, అంతర్గం మండలాల్లోని 195 రేషన్ షాపులకు బియ్యం సరఫరా చేయాల్సి ఉండగా, జూలై మాసానికి సంబంధించి ఇప్పటి వరకు 170 షాపులకు సరఫరా పూర్తి చేశామని అధికారులు తెలిపారు. స్టేజ్ 2 తుది కాంట్రాక్టర్ ఫైనలైన నేపథ్యంలో పెండింగ్ ఉన్న షాపులకు సైతం త్వరగా బియ్యం సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ తనీఖీ సమయంలో ఎం.ఎల్.ఎస్. పాయింట్ వద్ద జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్, నాయబ్ తహసిల్దార్ బి.రాం బాబు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



## శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహించిన రామగుండం బిజేపి శ్రేణులు.

**ముఖ్య అతిధులుగా బిజేపి నాయకులు**

**ఎస్.కుమార్,నియొజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి.**



**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బిజేపి పార్టీ అధిష్టానం పిలుపు మేరకి రామగుండం నియొజకవర్గంలోని పలు బూత్ లలో జనసంఘ్ వ్యవస్థాపకులు శ్యామ ప్రకాశ్ ముఖర్జీ జయంతి,వర్ధంతి ఉత్సవాలని పక్షంరోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.అన్ని బూత్ లలో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి మొక్కలు నాటారు. శనివారం వివిధ డివిజన్లో జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఎస్.కుమార్,కందుల సంధ్యారాణి పాల్గోని మొక్కలు నాటారు.

లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు కోడూరి రమేష్ ఆద్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ ఉరగొండ అపర్ణ గారు బూత్ నంబర్ 120,121 మరియు 221,222 బూత్ లలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి రామగుండం బిజెపి ఇంచార్జీ కందుల సంధ్యారాణి హాజరై మొక్కలు నాటడం జరిగింది.జనగామ మండలం గుండబోయిన బుమన్న ఆధ్వర్యంలో 63,64,67 బూత్ లలో మరియు మల్లికార్జున్ నగర్ లోని 135,136 బూత్ లలో పంగ రవి గారి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షులు బండారి శ్యామ్ గారు నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎస్.కుమార్ గారు ముఖ్య అతథులుగా హాజరై శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పించి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు మాట్లాడుతూ

భారతదేశం ఐక్యత మరియు సమగ్రత కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆదర్శవంతుడు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారని అన్నారు.వారి జీవితాన్ని ప్రతీ ఒక్కరూ స్పూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.దేశ ప్రజల కోసం నమ్మిన సిద్ధాంతం కోసం శ్యామా ప్రసాద్ ముఖర్జీ కష్టపడ్డారని అన్నారు.ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు, రెండు రాజ్యాంగాలు ఉండొద్దని గట్టిగా పోరాడారని ఈ సందర్భంగా గుర్తు చేసారు.శ్యామా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిడుగు కృష్ణ,మెరుగు శ్రీనివాస్,మామిడివీరేశం,అందె రాజ్ కుమార్,రాజ్ కుమార్ చారి,కనకయ్య,మురళీ,భాస్కర్,కవిత,ఆకాశ్,రామకృష్ణ, గందం అజయ్,బీద శంకర్, గుండబోయిన సంతోష్,కొమురవెల్లి విశ్వనాథ్, గుఱ్ఱం సురేష్,ఉపేందర్,సంబోద్ సురేష్, మీస వికాస్, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజృంభిస్తున్న విష జ్వరాలు శీర్షికకు స్పందించిన ప్రభుత్వ వైద్యులు...



**మహబూబాబాద్ /గార్ల /జులై 6/అక్షరం న్యూస్...**

మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల పరిధిలోని, చిన్న కిష్టపురం గ్రామపంచాయతీ, మంగలితండ గ్రామంలో గత వారం, పది రోజులుగా గ్రామస్తులు అందరు విష జ్వరాల బారినపడి ఆందోళన చెందుతున్నారు. అధికారులు, ప్రభుత్వ వైద్యులు పట్టించుకోకపోవడంతో అక్షరం దినపత్రిక లో ప్రచురించిన విజృంభిస్తున్న విష జ్వరాలు అనే శీర్షికకు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు స్పందించి శనివారం నాడు మంగలితండ గ్రామంలో హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించారు. ప్రజల పక్షాన నిలబడి, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన అక్షరం దినపత్రిక యాజమాన్యం ను ప్రజలు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, యువతి, యువకులు, అభినందించారు.

## ఎన్టిపిసి మేడిపేల్లి సెంటర్ లో,స్వర్గీయ" శ్యామ ప్రసాద్ ముఖర్జీ" జయంతి

**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



ఎన్టిపిసి - రామగుండం మండల బిజెపి నాయకులుఎన్టీపీసీ మేడిపెల్లి సెంటర్ పట్టణ కేంద్రంలోనీ,అన్నపూర్ణ కాలనీ,(2,3) డివిజన్లలో(45,47,50 బూతుల్లో శ్యామప్రసాద్ ముఖర్జీలిజయంతి పురస్కారించుకొని శనివారంమొక్కలు నాటారు."నరేంద్ర మోడీ" పిలుపు మేరకు లిఅమ్మ కోసం ఒక మొక్కలి పేరుతో మొక్కలు నటడం జరిగినది.ఈ కార్యక్రమానికి వక్తగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్,నాయకులు "గాండ్ల ధర్మపురి పాల్గొని,మాట్లాడుతూ, లిడాక్టర్ శ్యాంమ ప్రసాద్ ముఖర్జీలి స్వతంత్ర భారత రాజనీతిజ్ఞులలో అగ్రగణ్యుడు,గొప్ప విద్యావేత్త, మహోన్నత దేశ భక్తుడు,జాతీయ వాదానికి,జాతీయ సమైక్యతకు మారుపేరు..దేశం కోసం ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన మహనీయుడు అని అన్నారు..భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు గౌరవనీయులు శ్యామ ప్రసాద్ ముఖర్జీ ,అఖండ భారతావని కోసం ప్రాణాలర్పించిన భారతమాత ముద్దుబిడ్డ జనసంఘ్ వ్యవస్థాపకులు శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ ,ఆమహనీయునికి శతకోటి వందనాలు తెలిపారు. ఏక్ దేశ్ మే దో నిశాన్,దో ప్రధాన్,దో విధాన్ నహీ చెలేగా,నహీ చెలేగా అని వారు ఇచ్చిన నినాదం వినగానే మన కళ్ల ముందు కదులుతారు.దేశ సమైక్యత కోసం ప్రాణాలర్పించిన మహా నేత.ఆర్టికల్ 370ని రద్దు చేసి జమ్మూకశ్మీర్ ను దేశంలో సమైక్య భాగంగా గుర్తించాలంటూ ఉద్యమించిన మహానేత ఆయన.వారు ఇచ్చిన నినాదాన్ని దృష్టిలో ఉంచుకొని భారత ప్రధాని మోడీ" ఆర్టికల్(370)రద్దు చేసినారు అని ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో.సీనియర్(బిజెపి)నాయకులు,తోట కుమార స్వామి,పల్లికొండ నర్సింగ్,సిలివేరి ఆంజనేయులు,అలకుంటా మహేష్,బూత్ అధ్యక్షులు,తిరుపతి సత్యనారాయణ,పల్లికొండ శ్రీనివాస్,ఈదునూరి శ్రీకాంత్,లింగరాజు,గొల్లపెల్లి సతీష్,సురేష్,నరేష్,దేవ్,నరేష్,నవీన్,పురన్ దుర్గ,బచ్చన్ క్షత్రియ,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కను సంరక్షించడం ప్రతి విద్యార్థి బాధ్యత

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



**పెద్దపల్లి టౌన్ జూలై 06 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రగతి నగర్ 20వ వార్డు లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ 20 వార్డ్ కౌన్సిలర్ రేవల్లి స్వామి హాజరయ్యారు పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం మంత్రి శ్రీధర్ బాబు పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయరమణారావు గారు మరియు చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి చేతుల మీదుగా వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఈరోజు 20 వార్డులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాలలో యాజమాన్యం మరియు కౌన్సిలర్ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు ప్రతి ఒక్క పౌరుడు ఒకటి నుండి మూడు మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని అలాగే మెప్మా ఆర్పీల ద్వారా ఇంటింటికి పూలు పండ్ల మరియు నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని ఇంటి యజమానులు సంరక్షించాలని అలాగే ప్రతి పౌరుడి పుట్టినరోజు సందర్భంగా వారు పుట్టినరోజు గుర్తుగా ఒక మొక్క నాటాలని నాటిన మొక్కలను కాపాడి స్వచ్ఛ పెద్దపల్లిగా తీర్చిదిద్దాలని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది వార్డ్ ఆఫీసర్ రాజు ఆర్పీ మల్లేశ్వరి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు

## బిజెపి వ్యవస్థాపకుడి గుర్తుగా అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం

**పెద్దపల్లి టౌన్ జూలై 06 అక్షరం న్యూస్**



భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకుడు శ్యామ్ ప్రసాద్ లాల్ ముఖర్జీ వర్ధంతి మరియు జయంతి పురస్కారించుకొని జూన్ 23 నుండి జూలై 6 తారీకు వరకు ఉత్సవాలు చేయాలని బిజెపి జాతీయ శాఖ పిలుపు ఇవ్వడం జరిగింది అని దానిలో భాగంగా నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ కోసం ఒక మొక్క కార్యక్రమం చేపట్టారు అందులో భాగంగా శనివారం పెద్దపల్లి మండలం చీకురాయి గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యం లో మొక్కలు నాటే కార్యక్రమం బిజెపి నాయకులు కార్యకర్తలు చేపట్టడం జరిగింది అదే విందంగా మండలంలోని బాంపెల్లి నిట్టూరు రంగాపూర్ అందుగులాపల్లి గ్రామాలలోని బూత్ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్య లో మొక్కలు నాటడం జరుగుతుందని తెలిపారు

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నూతన కార్యవర్గం ఎన్నిక

**పెద్దపల్లి టౌన్ జూలై 06 అక్షరం న్యూస్**

ఏబీవీపీ పెద్దపల్లి నగర శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్ కరీంనగర్ విభాగ్ కన్వీనర్ అజయ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాల్యాల రాకేష్ మాట్లాడుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతాలతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని తెలిపారు విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించింది అని అన్నారు నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించిందని పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థిని జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు అనంతరం విభాగ్ కన్వీనర్ అజయ్ నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించారు పెద్దపల్లి నూతన నగర కార్యదర్శిగా యతీరాజు అజయ్ జోనల్ ఇంచార్జ్ లు గా గొనె దినేష్ బోయిని రాకేష్ విష్ణు వర్ధన్ కొయ్యడా బన్నీ నగర ఉపాధ్యక్షులుగా వైభవ్ ఆకాష్ శర్వాన్ నగర సంయుక్త కార్యదర్శిలు గా అరె గణేష్ వన్నె మహేష్ శశాంక్ నగర హాస్టల్స్ ఇంచార్జ్ గా ఆదిత్య సోషల్ మీడియా ఇంచార్జ్ గా శివ కార్యవర్గ సభ్యులు గా అభినవ్ శ్రవణ్ వినయ్ నియమించారు అనంతరం నగర కార్యదర్శి యతీరాజు అజయ్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ముందుండి జాతీయ



భావాలలో పెంపొందించడంలో నా వంతు పాత్ర పోషిస్తానని తెలియజేశాడు నగర కార్యదర్శి ఎన్నిక పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ రాజశేఖర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీపతి సాయి నాయకులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు

# పట్టణాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా చర్యలు

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-పారిశుధ్య నిర్వహణను ప్రణాళిక ప్రకారం మెరుగుపర్చాలి**
**-పెండింగ్ పన్నులు వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**-పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల అభివృద్ధి, పారిశుధ్యంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై-6 అక్షరం న్యూస్**

జిల్లాలో ఉన్న పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాల అభివృద్ధి, పారిశుధ్యంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా పెద్దపల్లి పట్టణానికి మంజూరు చేసిన 30 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనుల వివరాలు, వాటి స్థితిగతులను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి 4.2 కోట్లతో చేపట్టే జంక్షన్ల అభివృద్ధి, మార్కెట్, వైకుంఠ దామం, కమర్షియల్ బ్లాక్ నిర్మాణ పనుల ప్రణాళికను స్థానిక ఎమ్మెల్యేతో కలిసి సిద్ధం చేయాలని, మున్సిపల్ కమీషనర్ చొరవ తీసుకుని ఎమ్మెల్యేతో సమన్వయం చేసుకుంటూ తుది ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్లు, సీసీ డ్రైయిన్లు, బీటీ రోడ్లు మొదలగు పనుల టెండర్ ప్రక్రియ జూలై 10 నాటికి పూర్తి చేసి జూలై 20 నాటికి పనులు ప్రారంభించాలని, పనులు త్వరగా ప్రారంభం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రతి రోజూ రోడ్లను పూర్తి స్థాయిలో శుభ్రం చేయాలని, డ్రైనేజీలను క్లీన్ చేయాలని, రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా, రోడ్లపై ప్లాస్టిక్ కనిపించకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం వార్డ్ అధికారులు, సానిటేషన్ సూపర్ వైజర్ లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పారిశుధ్య నిర్వహణ చేసేలా పర్యవేక్షించాలని అన్నారు. గత సంవత్సర కాలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాల జాబితా తయారు చేయాలని అన్నారు. పట్టణంలో నూతన లే ఔట్ల అనుమతులు నిబంధనల ప్రకారం అందించాలని, వాటిలోని ఓపెన్ ప్రదేశాలను స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పురపాలక సంఘం 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6 కోట్ల 42 లక్షల పన్ను



వసూలు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు కోటీ 77 లక్షల పన్ను వసూలు చేశామని అధికారులు తెలిపారు. ఆస్తి పన్ను, నీటి బిల్లులు, ఇతర ఆదాయ మార్గాల్లో వసూలు చేయాల్సిన బిల్లులు త్వరగా వసూలు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధి పై సమీక్షించిన కలెక్టర్ పెండింగ్ అభివృద్ధి పనుల టెండర్లు పూర్తిచేసి జులై 20 నాటికి పనులు ప్రారంభమయ్యేలా చూడాలని అన్నారు. పట్టణంలో రోడ్లపై నీరు నిలవకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందని, అవసరమైన చోట ట్రెంచ్ లు నిర్మించాలని లేదా డి వాటరింగ్ చేయాలని అన్నారు.

సుల్తానాబాద్ పట్టణంలో ఉన్న డ్రైయిన్లను వారానికి రెండు సార్లు శుభ్రం చేయాలని అన్నారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద లక్ష్యం మేరకు మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సుల్తానాబాద్ మునిసిపల్ కమీషనర్ వేణు మాధవ్, టౌన్ ప్లానింగ్ అధికారులు, శానిటేషన్ ఆర్ఐలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జంతువుల నుంచి సంక్రమించే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

**జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్**

**పెద్దపల్లి, ప్రతినిధి జూలై -6 అక్షరం న్యూస్**

జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ అన్నారు. శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలోని పశు వైద్యశాలలో నిర్వహించిన జంతువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ,లి జంతువుల నుండి మనుషులకు, మనుషుల నుండి జంతువులకు సంక్రమించే వ్యాధులను జూనోటిక్ వ్యాధులు అంటారని, ముఖ్యంగా జంతువుల నుండి సంక్రమించే వ్యాధులలో రేబిస్, క్షయ, బర్డ్ ఫ్లూ, ఆంత్రాక్స్, బ్రూసెల్లోసిస్ ఉన్నాయని అన్నారు. జంతువుల నుండి మనుషులకు సంక్రమించే జూనోటిక్ వ్యాధుల నివారణ కొరకు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వ్యాధి బారిన పడ్డ పెంపుడు జంతువులను తాకిన వెంటనే చేతులను యాంటిసెప్టిక్ లోషన్లతో, సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలనితెలిపారు. చనిపోయిన జంతువులు, జీవాలు తీసుకెళ్ళేటప్పుడు వాటి స్రావాలు, చనిపోయిన పిండాలను చేతికి అంటకుండా తీసి వాటిని పూడ్చిపెట్టాలని తెలిపారు. పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా లెప్టోస్పైరోసిస్, యాంటి రేబీస్ టీకాలు వేయించాలని, పెంపుడు జంతువులు కరిచినప్పుడు త్వరగా వైద్యుని సంప్రదించి (టి.టి., యాంటి రేబీస్) టీకాలు వేయించు కోవాలని (రేబీస్ వ్యాధికి చికిత్స లేదు),

మరగ కాచిన పాలు, బాగా ఉడకబెట్టిన మాంసం ఆహారంగా తీసుకోవాలని, చవకబారు ఐస్క్రీములు తినకూడదని అన్నారు. చనిపోయిన జంతువుల/ జీవాల మాంసం తినకూడదని, ఆంత్రాక్స్ వ్యాధి లక్షణాలతో చనిపోయిన పశువులు, జీవాల కళేబరాలను కోయకూడదని, వాటినిలోతైన గోతిలో సున్నము చల్లి పూడ్చి/ కాల్చి వేయాలని, శుభ్రమైన ఆహార నియమాలను పాటించాలని, తరచు పెంపుడు కుక్కల మలాన్ని పరీక్ష చేయించి, నట్టల నివారణకు నట్టల మందులను త్రాగించాలని,



ఎలుకలను మన పరిసర ప్రాంతాలలో ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ ఇన్చార్జి అధికారి డాక్టర్ రామస్వామి, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ కమలాకర్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ పి.మదూకర్ రెడ్డి, హెచ్.ఈ.ఓ. టీ. రాజేశం, ఎపిడమలాజిస్ట్ నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలి

## - సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం జిఎం ఆఫీస్ ఎదుట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి వినతి పత్రం అందజేశారు.

తెలంగాణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సంస్థ కొత్త బొగ్గు గనులను ఎలాంటి వేలం లేకుండా సింగరేణి సంస్థకు కేటాయించి అనుమతులను ఇవ్వాలని సామాజిక సేవా దృక్పథంతో బొగ్గు గనుల సమీప గ్రామ ప్రజల మరియు ప్రాంతాల అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తు రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతున్న సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం కోసం కేంద్ర ప్రభుత్వానికి చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే ఎలాంటి షరతులు లేకుండా అనుమతులు ఇప్పించాలని కోరుతున్నాం. ఎం ఎం డి ఆర్ - 2015 చట్టానికి అనుగుణంగా కూడా సింగరేణి సంస్థకు గతంలో ఒరిస్సా, గుజరాత్, తమిళనాడు రాష్ట్రాలకు కేటాయించిన పద్ధతిలోనే కొత్తగనుల తవ్వకానికి అనుమతి ఇవ్వాలని మనవి చేస్తున్నాం.

గనుల వేలం పాట నుండి తెలంగాణలోని బొగ్గు గనులను మినహాయించి, సింగరేణిలో కొత్తగా ఉపాధి పొందిన 20వేల మంది ఉద్యోగుల భవిష్యత్తును కాపాడటం తో పాటు తెలంగాణ అస్తిత్వాన్ని కూడా సంరక్షించాలని కోరుతున్నాం.

దేశ విద్యుత్తు అవసరాలను తక్కువ ఖర్చుతో తీరుస్తున్న సింగరేణి సంస్థను కాపాడుకోవడం మనందరి తక్షణ కర్తవ్యం.

సింగరేణి ఉద్యోగులు, తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షలను గమనించి కొత్త గనులను తక్షణమే ప్రారంభించాలని టిబిజికెఎస్ డిమాండ్ చేస్తున్నది. గనుల తవ్వకం పనులు ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగితే, సింగరేణి ఒడిదుడుకులకు లోనై మూతపడే ప్రమాదం ఉంది

సింగరేణి సంస్థను కాపాడుకోవడం కోసం, కొత్త బొగ్గు గనులను సింగరేణి ఆధ్వర్యంలోనే ప్రారంభించడం కోసం సమ్మెతో పాటు, ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ చెరుకు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అబ్బు శ్రీనివాస్ రెడ్డి, ముసుకుల అనిల్ రెడ్డి, సురేందర్, దాసరి శ్రీనివాస్, బేతి రవితేజ, మార్క నరేష్, అమర గాని శ్రీనివాస్,



వెంకటేష్, అంబి రాకేష్, శ్రీకాంత్, మెతుకు శ్రీను, జాబు తిరుపతి, గెల్లు సదయ్య, గని, చౌడ శ్రీనివాస్, రాజేశం, రమేష్, రవి, రాములు, శ్రావణ్ అడిపల్లి రాజు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

**బిజెపి, బిఆర్ఎస్ కార్పోరేటర్ల ఆందోళన**
**మేయర్ పోడియం చుట్టుముట్టి రాజీనామాకు డిమాండ్**
**ప్లకార్డులు ప్రదర్శించిన బిఆర్ఎస్ కార్పోరేటర్లు**



హైదరాబాద్,జూలై6: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని సమస్యలను ఏకరవు పెట్టారు.

బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ ,బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశించింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. 150 మంది కార్పొరేటర్లలో

ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు. మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు చనిపోయారు. ప్రస్తుతం 47 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు 41 మంది, బీజేపీకి 39, కాంగ్రెస్‌కు 19 మంది సభ్యులున్నారు.

దాదాపు నాలుగున్నర నెలల తర్వాత జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని పార్టీలకు సంబంధించి 23 ప్రశ్నలతో సుదీర్ఘంగా చర్చ సాగేలా సభ సిద్ధమైంది. ఈ క్రమంలో సమావేశం ప్రారంభం కాగానే.. బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసనతో సభ రసాభాసగా మారింది. అనంతరం నగరంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని.. మేయర్ సహా అధికారులు చోద్యం చూస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర నేతలు సైతం జీహెచ్ఎంసీ పరిధిలోని సమస్యలు ఏకరవు పెట్టారు. వానా కాలం సమీపించినా నాలాల్లో పూడిక తీత పనులు జరగట్లేదని ఆందోళనకు దిగారు. చెరువులు కబ్జాకు గురవుతున్నాయని.. ఖాళీ పైపులు, గుగ్రపు డెక్కలతో కొందరు కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు.

# దేవభూమిలో వరదబీభత్సం

**కొండచరియలు విరిగి ఇద్దరు మృతి**
**హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తింపు**

నైనిటాల్,జూలై6: దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చమోలీ జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మృతిచెందినట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన నిర్మల్ షాహీ (36), సత్య నారాయణ (50) బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి వారిపై పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను శిథిలాల నుంచి బయటకు తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అటు కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ నేషనల్ హైవే పలు చోట్ల ధ్వంసమై రాకపోకలు నిలిచిపోయాయి. రుద్రప్రయాగ్-కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలను నిలిచాయి. శని, ఆదివారాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ముందజాగ్రత్త చర్యగా రుద్రప్రయాగ్‌లో అన్ని స్కూళ్లకు నేడు సెలవు ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## భద్రాద్రి అభివృద్ధిపై పడని అడుగులు

**మాస్టర్‌ప్లాన్ వెనక్కి పోయినట్లేనా?**

**పట్టింపు లేని నేతలు**

భద్రాద్రికొత్తగూడెం,జూలై6: యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో భద్రాచలానికి వచ్చి అధికారులు,నాటి మంత్రి తుమ్మల తదితరులతో చర్చించి, పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా ఇప్పుడు మళ్లీ బలంగా ఉన్నందున ఆయన దీనిని ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. గతంలో ప్రకటించిన వంద కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టబోయే పనుల కోసం ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రి లాగా భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇప్పుడు ఆయన కూడా మంత్రిగా ఉన్నందున చొరవ తీసుకోవాలని అన్నారు. ఏళ్లు దాటినా కార్యాచరణ గడపదాటలేదు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

## కొనుగోళ్లు జరక్క కంది రైతుల అవస్థలు

**పెట్టుబడులు రాక అన్నదాతు ఆందోళన**

రంగారెడ్డి,ఫిబ్రవరి6: అష్టకష్టాలు పడి పండించిన పంటను సైతం రైతన్న అమ్ముకోలేక దిగాలు పడుతున్నాడు. రేయింబవళ్లు కష్టపడి, ఎకరాకు 10వేల నుంచి రూ.20వేలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు ధర అందక రైతన్న కుదేలవుతున్నాడు. మద్దతు ధరకైనా అమ్ముకుందామంటే కొనేవారు లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు. నిన్నటి దాక పత్తి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడిన రైతులు నేడు కందులు విక్రయించడానికి అవస్థలు పడుతున్నారు. మార్కెట్లలో రాశులు పోసి కొనేవారికోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, ప్రారంభించిన చోట కొనుగోలు లేక రైతులు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. గతంలో కందులు హాకాసంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసేవారు. ఇప్పుడు హాకాసంస్థ కొనుగోలు చేయట్లేదు. దాంతో కందుల కొనుగోలు బాధ్యతను మార్కెఫెడ్ సంస్థకు అప్పగించారు. అటు సహకార సంఘాల సిబ్బంది ఎన్నికల హడావుడిలో ఉండటంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కూడా కందులు కొనుగోలు చేయడం లేదు.

# ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమీద్**



రాజన్నసిరిసిల్ల/ గంభీరావుపేట/ జులై6(అక్షరం న్యూస్) గ ం బీ, ూ వ ు ే ఎ ట మండలంలోని కొన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో పలు సమస్యలు ఉన్నాయని జిల్లా విద్యాధికారి రమేష్ కు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ఫిర్యాదు చేశారు మండల కేంద్రంలోని కేజీవిపీ పాఠశాలలో బాత్రూంలు సరిగా లేక విద్యార్థిని విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నందున జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారన్నారు దీనికి వారు స్థానుకూలంగా స్పందించి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు అన్నారు

## మద్నూర్ కేంద్రంలో ఎమ్మెల్యే కాంతారావు పుట్టిన రోజు వేడుకలు



మద్నూర్ /జులై 06(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దారస్వార్ సాయిలు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. శనివారం రోజున మార్కెట్ కమిటీ ఆవరణలో మండల గ్రామాల నాయకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే కాంతారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధన కోసం కృషి : మేయర్ లతాప్రేమ్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ అన్నారు. శనివారం జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని కార్పోరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ గ్రామంలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ పాల్గొని మాట్లాడుతూ బాబు జగ్జీవన్‌రామ్ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో శ్రమించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతిలోకి తీసుకొచ్చేందుకు పోరాడిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కే దక్కుతుందని కొనియాడారు. జనం కోసం తన 50 ఏళ్ల జీవితాన్ని అంకితం చేసి, దేశంలోనే దళితుల్లో ఉప ప్రధానిగా పనిచేసి, తన రాజకీయ జీవితంలో ఒక్క మచ్చ లేకుండా తన ప్రత్యర్థులతో శభాష్ అనిపించుకున్న మహోన్నత వ్యక్తి అన్నారు. రాబోయే రోజుల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలను, ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు. ఆయన స్ఫూర్తితో పని చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ డప్పు నవీన్ కుమార్, కార్పొరేటర్ లు రవీందర్ రెడ్డి, రాము, సీనియర్ నాయకులు ప్రేమ్ గౌడ్, నరేందర్, గోపాల్ ముదిరాజ్, టింకు రెడ్డి, సంగారెడ్డి, నరేందర్, ఖాజా, కో ఆప్షన్ సభ్యులు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాంతారావు జన్మదిన వేడుకలు



మద్నూర్ /జులై 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

డో%శీ%గ్లీ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బస్వారాజ్ పటేల్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కాంతారావు జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బస్వారాజ్ పటేల్ కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు కేక్ తినిపించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న మొక్కలను పెట్టడం జరిగింది. కొందరు నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేశారు. కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగుల యొక్క ఆరోగ్య విషయాలు తెలుసుకొని వారికి పండ్లు, ఫలాలు అందజేశారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బస్వారాజ్ పటేల్, యునుస్ పటేల్, అఫ్సర్, నాగేష్ పటేల్, మాజీ ఎంపీటీసి బాలాజీ పటేల్, మాజీ వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి , మండల గ్రామ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లోక్ సభ లో మోదీ స్క్రిప్ట్ నే రాష్ట్రపతి చదివారు..

- ఈడీ, సీబీఐ రాజకీయ దాడులు ద్రౌపది ముర్ము కు కనిపించవా..?
- కొత్త పార్లమెంట్ భవనం బీజేపీ వాళ్లకు కూడా నచ్చట్లే
- ఖమ్మం ఎంపీ రామ సహాయం రెడ్డి

**సీపీఐ జిల్లా కార్యాలయానికి వెళ్లిన**

- ఆర్ఆర్ఆర్ విజయానికి కృషి చేసినందుకు
- ఆ పార్టీ నేతలకు ప్రత్యేక కృతజ్ఞతలు




ఖమ్మం/తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం: ఇటీవల జరిగిన లోక్ సభ సమావేశాలప్పుడు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రధాని మోదీ ఇచ్చిన స్క్రిప్ట్ నే చదివారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విమర్శించారు. ఎన్నికల అప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయంలో భాగస్వాములైన సీపీఐ శ్రేణులకు ఖమ్మంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయానికి శనివారం వెళ్లి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..కావాలనే, రాజకీయ దురుద్దేశంతోనే ఎమర్జెన్సీ అంశాన్ని ప్రస్తావించారని.. బీజేపీ పాలనలో రాజకీయ కోణంలో జరిగే ఈడీ, సీబీఐ దాడుల ఎమర్జెన్సీ కంటే అది తక్కువేనని అన్నారు. రాష్ట్రపతి ఎమర్జెన్సీ గురించి అంతలా మాట్లాడటం సరికాదని తెలిపారు.

### కార్పొరేట్ తీరు బాలే..

కొత్త లోక్ సభ భవనం బీజేపీ వాళ్లకు కూడా నచ్చడం లేదని, అది ఓ కార్పొరేట్ ఆఫీస్ తరహాలోనే కనిపిస్తోందని అన్నారు.

అప్పట్లో నాన్న లోక్ సభకు వెళ్ళే సమయంలో నేను ఆయన వెంట పోగా అక్కడ విశాలమైన భవనం ఉండేదనీ, కానీ ఇప్పుడు కట్టిన లోక్ సభ అలా లేదని చెప్పారు. స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లా తో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా వ్యవహరించాలని సూచించినప్పటికీ..ఇండియా కూటమి ఎంపీలు మాట్లాడుతున్నప్పుడు మైక్ ఆఫ్ చేస్తున్నారని, ఇది సరికాదని తెలిపారు. బీజేపీకి మద్దతునిచ్చిన టీడీపీ, ఇతర పార్టీల ఎంపీలు కూడా ఉత్సాహంతో లేరని..అన్నారు. నరేంద్ర మోదీ విధానాలతో తీసుకొచ్చిన అగ్నివీర్ కాంట్రాక్టు పద్ధతితో మన సైన్యం ఆత్మస్థైర్యం దెబ్బతిన్నదని,కొన్నేళ్లలో పాకిస్థాన్ ని ఎదుర్కోవడానికి కూడా సత్తువ ఉండదని ఆర్మీ అధికారులే చెబుతుండడం ఇందుకు నిదర్శనమని తెలిపారు. కేంద్రం ప్రజావ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు ఇండియా కూటమి ఎంపీలు బలంగా పనిచేస్తారని అన్నారు.

### అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తా..

తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మొత్తం పర్యటించి.. శ్రేణులను, ప్రజలను కలుస్తానని ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. తొలుత అశ్వారావుపేట నుంచి అనుకున్నామని, జిల్లా కేంద్రమైన ఖమ్మం నుంచి మొదలెట్టి అన్నిచోట్లకు వెళ్ళబోతున్నానని అన్నారు. తన మన అనే లేకుండా అందరి పక్షాన ఉండి ప్రజా సమస్యల పరిష్కరిస్తానని

ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు బాగం హేమంతరావు, జిల్లా బాధ్యులు పోటు ప్రసాద్, నాయకులు ద%శీ%డి సురేష్, మహమ్మద్ మౌలానా, కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై పోలీసు వారు అవగాహన కలిగి ఉండాలి..



ఖమ్మం అడిషనల్ డీసీపీ ప్రసాదరావు

ఖమ్మం/ తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్)

మధిర రూరల్ పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ ( లా అండ్ ఆర్డర్) ప్రసాద్ రావు జనరల్ తనిఖీల్లో భాగంగా ఈరోజు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నూతనంగా అమల్లోకి వచ్చిన కొత్త చట్టాలపై పోలీసులకు అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. శాంతిభద్రతల దృశ్య పూర్తిస్థాయిలో పోలీస్ పనిచేయాలని సమాజంలో పోలీసుల పాత్ర చాలా ముఖ్యమైందని తెలియజేశారు. రూరల్ పోలీస్ స్టేషన్ లో పలు వివరాలను ఎస్ఐ లక్ష్మీ భార్గవిని అడిగి తెలుసుకున్నారు.

## ములుకనూరులో బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 06(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ కూడలిలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పోరాటం చేసి, దేశ ఉప ప్రధాని గా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. దేశంలో వెట్టిచాకిరి నిర్మూలించాడని, తపాలా మంత్రిగా పని చేసి, ఊరూరా తపాలా కార్యాలయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రభాకర్, డ్యాగల సారయ్య, కొలుగూరి రాజు,బండారు సురేందర్, మాట్ల వెంకటస్వామి, నక్క సునీల్, తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్, ఆశీర్వాదం, ఐలయ్య భీమ్ రెడ్డి, సంజీవ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్న్షిప్ మరియు ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక...



ఖమ్మం/తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్)

నిర్దిష్ట ప్రణాళికతోనే విజయం సాధించగలమని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో శనివారం నిర్వహించిన వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాంగణ నియామకాలలో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు ఒక ప్రణాళికాబద్ధమైన లక్ష్యాన్ని కలిగి ఉండాలని, తద్వారా విజయం సులబతరం అవుతుందని వారు తెలిపారు. ఇంటర్న్షిప్ మరియు ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను వారు అభినందించి వారికి దిశనిర్దేశ్యం చేసారు.ఐటి సర్వీసెస్ మరియు ఐటి ప్రోవైడర్ కంపెనీ అయిన వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో జూనియర్ సాఫ్ట్వేర్ డెవలప్పర్ ఉద్యోగానికి జరిగిన ప్రాంగణ నియామకాలలో 215 మంది విద్యార్థులు పాల్గొనగా 57 మంది మౌకిక పరీక్షకు అర్హత సాధించారు. గ్రూప్ డిస్కషన్ మరియు టెక్నికల్ రౌండ్స్లో ఎంపికలు నిర్వహించగా వీరిలో 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి. ధాత్రి తెలిపారు. తృతీయ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఈ నియామకాలలో చివరి సంవత్సరం పూర్తయ్యే వరకు ఇంటర్న్షిప్ పొందుతారని, డిగ్రీ పూర్తి అవ్వగానే ఉద్యోగస్తులుగా పరిగణిస్తారని వారు తెలిపారు.

వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో అర్హత సాధించిన విద్యార్థులకు నెలకు 20,000 రూపాయలు స్టైఫండ్ అందుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇంటర్న్షిప్ అనంతరం వార్షిక ఆధాయంగా 8.5 లక్షల నుండి 12 లక్షల వరకు అందుతుందని వారు తెలియచేసారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటికే 430 పైచిలుకు ఉద్యోగాలను కల్పించామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వి.టి.యస్. ఎంటర్ప్రైజెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ జి. రంజిత్ కుమార్, హెచ్. ఆర్. ఎగ్జిక్యూటివ్ ఆర్. కీర్తన, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150, 2024-25 సంవత్సరపు నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారము..







ఖమ్మం/ తల్లాడ జూలై 6 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలో గట్టయ్య సెంటర్ ఎన్ఎస్పి రోడ్ రోటరీ కమ్యూనిటి సెంటర్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం 3150 , 2024-25 సంవత్సరపు నూతన కార్యవర్గం రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం నూతన అధ్యక్షుడుగా శ్రీ నల్లమోతు రవీంద్రనాథ్ , కార్యదర్శిగా హరి శ్రీనివాస్ మరియు కోశాధికారిగా బొడ్డు సుధాకర్ లచే పీడీజీ మల్లాది వాసుదేవ్ ప్రమాణస్వీకారము చేయించారు . అనంతరం పదవీ బాధ్యతలను అప్పగించారు . ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా పీడీజీ వడ్లమాని రవి , పీడీజీ వడ్లమాని రాజ్యలక్ష్మి , డిప్యూటీ గవర్నర్ దొడ్డపనేని సాంబశివరావు మరియు అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు లు హాజరయ్యారు . ముఖ్య అతిథి వడ్లమాని రవి మాట్లాడుతూ 3150 డిస్ట్రిక్ట్ లో ఖమ్మం రోటరీ క్లబ్ ఎంతో ప్రతిష్టాత్మకమైనదని అన్నారు . నేటి వరకు షుమారు లింబ్ సెంటర్ ద్వారా షుమారు 12,000 కృత్రిమ కాళ్ళు ఉచితముగా పేదలకు పంపిణీ చేసినందుకు

రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం వారిని ప్రత్యేకంగా అభినందించారు. నూతనముగా నిర్మించిన రోటరీ ట్రస్ట్ భవనములో డైగ్నోస్టిక్ సెంటర్ , ఫిజిఓథెరపీ కేంద్రమును ప్రారంభించుటకు అవసరమైన పరికరములు కొనుగోలు చేయుటకు గాను నిధులను సీస్సార్ ఫండ్ ద్వారా సమకూర్చుటకు తమ ఆమోదమును తెలిపారు . భారతదేశములో మరియు అంతర్జాతీయంగా రోటరీ సంస్థ చేయు విస్తృతమైన సేవలను సోదాహరణముగా వివరించారు .

## బీజేపీ ఓబీసీ మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ బీ.శివకుమార్ నియామకం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : బిజెపి ఓబీసీ మోర్చా రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ గా బి. శివకుమార్ ను ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు దుద్దాల లక్ష్మీనారాయణలు నియమించారు. ఈ మేరకు శివకుమార్‌కు శనివారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. తనపై నమ్మకంతో అసెంబ్లీ కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన బిజెపి అధిష్టానానికి బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కే.నరేందర్ రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె.సిద్ధప్ప, మాజీ ఎంపీటీసీ రాఘవ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సి.బీరప్ప కృతజ్ఞతలు తెలిపారు.

## మెనూర్ గ్రామంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



మద్నూర్ /జులై 06 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యే కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం రోజున మెనూర్ గ్రామంలోని మొఘ చౌరస్తా వద్ద మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, మారేపల్లి గంగారాం, జుబ్రె సురేష్, జంషెడ్ వార్ అశోక్ పటేల్, కామట్ వార్ సాయిబాబా ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే కాంతారావు నిండు నూరేళ్లు భగవంతుడు ఆరోగ్యం ఇవ్వలని, జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి లో ఆదర్శం కావాలని కార్యకర్తలు వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కమిటీలో జిల్లా కార్యదర్శిగా ఎన్.వందన



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ నుంచి రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కమిటీలో జిల్లా కార్యదర్శిగా తనను ఎన్నుకోవడం పట్ల ఎన్.వందన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్.వందన మాట్లాడుతూ.. భారతీయ జనతా పార్టీలో తనను గుర్తించి బాధ్యతలు అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్టానానికి, రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు డీ.లక్ష్మీనారాయణ, ఇతర స్థానిక నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలకు కట్టుబడి పనిచేస్తానని ఆమె తెలిపారు.

## నేడే వైరా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం...



ఖమ్మం/ వైరా జూలై 6 (అక్షరంన్యూస్)

వైరా లయన్స్ క్లబ్ 19వ ప్రమాణ స్వీకార కార్యక్రమం వైరాలోని కామిశెట్టి కళ్యాణమండపంలో ఉదయం 10 గంటలకు జరుగుతుందని క్లబ్ పిఆర్ఓ ఏపూరి రాజారావు ప్రోగ్రాం చైర్ పర్సన్ లగడపాటి ప్రభాకర్ రావు తెలిపారు. 2024. 25 సంవత్సరానికి గాను నూతన అధ్యక్షులుగా చింతలపూడి వెంకటేశ్వరరావు సెక్రటరీగా అబ్బూరి రమేష్ ట్రెజరర్ గా మరికంటి రాంగోపాల్ లను నూతన ప్రమాణ స్వీకారాన్ని ఇన్స్టాలేషన్ ఆఫీసర్ ఇమీడియట్ ఫాస్ట్ జిల్లా గవర్నర్ సిహెచ్ శివప్రసాద్ నిర్వహిస్తారని లయన్స్ క్లబ్ నూతన సభ్యులను గంద్ర సోమిరెడ్డి ప్రమాణ చేయిస్తారని తెలిపారు వైరా కమ్మవారి కళ్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి ప్రమాణ స్వీకార ముఖ్యఅతిథిగా గాట్ అంబాసిడర్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ హాజరవుతారని తెలిపారు. అతిథులుగా రీజియన్ చైర్మన్ డాక్టర్ డి పి సి రావు జీఎస్టీ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్లు పెనుగొండ ఉపేందర్ రావ్ ఉండ్రు వరలక్ష్మి మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత జిల్లా కమిటీ సభ్యులు వనమా విశ్వేశ్వరరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తదితరులు పాల్గొంటారని తెలిపారు.

## బీజేపీ పార్టీ మహిళా మోర్చా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనిత దేవీ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : తనపై నమ్మకంతో పార్టీ పెద్దలు బీజేపీ పార్టీ మహిళా మోర్చా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి నియమించడం సంతోషంగా ఉందని అనితదేవి తెలిపారు. శనివారం ఈ మేరకు జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ లో కష్టపడి పని చేసే వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని వివరించారు. ప్రజలు, మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా తన దృష్టికి తీసుకురావాలని, వారి సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేయడం జరుగుతుందని వివరించారు.

## బాబు జ్జగీవన్‌రామ్‌కు నివాళులర్పించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన గొప్ప మహానుభావుడు బాబు జగ్జీవాన్ రామ్ అని రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాజేంద్ర నగర్ నియోజకవర్గ పరిధిలోని బుద్వేల్ ఎక్స్‌టెన్షన్ చౌరస్తాలో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన పాల్గొని జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ స్ఫూర్తిగా ఆదర్శవంతంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ వర్గీకరణ పోరాటానికి 30 ఏండ్లు




హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 06(అక్షరం న్యూస్):

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవించి 30 ఏండ్లు పూర్తిచేసుకున్న నేపథ్యంలో ఊరూరా జెండా ఎగురవేయాలని మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా ఇంచార్జీ బండారు సురేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ములుకనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో ఎన్నో ఆటుపోట్లను ఎమ్మార్పీఎస్ తట్టుకొని నిలబడిందన్నారు. చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు మొదలుకొని వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు, దళితులపై వివక్షతో జరిగే హత్యలు, అత్యాచారాలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అనేక విజయాలు సాధించిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరుగనున్న మాదిగల ఆత్మగౌరవ కవాతు ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి మధుకర్, నక్క సునీల్, పార్నండుల సురేష్, మాడుగుల ప్రభుదాస్, వర్కిల్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి వీరాంజనేయ వ్యాయంశాలలో రెజ్లింగ్ పోటీలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : ప్రతి ఒక్కరూ వారి ఆసక్తికి తగిన విధంగా క్రీడల్లోనూ రాణించాలని చైర్మన్ ఆంజనేయులు పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా నార్సింగి వీరాంజనేయ వ్యాయంశాలలో రంగారెడ్డి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 23 ఏళ్లలోపు పురుషుల ఫ్రీస్టైల్ గ్రీకో రోమన్, మహిళల రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలను నిర్వహించారు. ఇందులో ఎంపికైన రెజ్లర్లు జూలై 14న యూసుఫ్‌గూడలో రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు యాదయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండు, కోశాధికారి కొల్లూరు రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు హీరాలాల్, లక్ష్మణ్, కైలాష్, శ్రీధర్, శ్రీనివాస్, పాపాలాల్, రాజు, బాల్‌రాజ్, ప్రకాష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం వర్ధంతి కి ఘన నివాళి..



ఖమ్మం/వైరా జూలై 6 (అక్షరంన్యూస్)

వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రాం 38 వ వర్ధంతి సందర్భంగా వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్ అధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్...

బాబూ జగ్జీవన్ రాం స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. బీహార్లోని వెనుబడిన వర్గాల నుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడు. భారత పార్లమెంటులో

40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు, 1946లో అతను జవహార్ లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్ని వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ కార్మిక మంత్రి, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడు. అతను సామాజిక న్యాయం రాజ్యాంగంలో పొందుపరచబడిందని నిర్ధారించినాడు. భారతదేశంలో హరిత విప్లవం, భారత వ్యవసాయాన్ని ఆధునీకరించడంలో అతను అందించిన సహకారం, కేంద్ర వ్యవసాయ

మంత్రిగా తన రెండు పదవీకాలాల్లో 1974 కరువు సమయంలో, ఆహార సంక్షోభాన్ని నివారించటానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖను నిర్వహించమని కోరినప్పుడు అంగీకారం తెలుపటం ఎప్పటికీ గుర్తుంచుకోవాల్సిన విషయం.అతని మరణం తరువాత, అతను స్వతంత్ర భారతదేశం మొట్టమొదటి క్యాబినెట్‌లో చివరిగా జీవించి ఉన్న చివరి తాత్కాలిక మంత్రి, జీవించి ఉన్న చివరి సభ్యుడు. అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షుల శీలం వెంకట నర్సిరెడ్డి, పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దాసరి దానియేలు, పాలేటి నరసింహరావు, పొదిల హరినాథ్, సిరిపురం ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె రత్నం, మచ్చ బుజ్జి

బోళ్ళ గంగారావు, వైరా మండల బిసి సెల్ అధ్యక్షులు చప్పిడి వెంకటేశ్వరరావు, పణితి శ్రీనివాసరావు, కర్నాటి హనుమంతరావు, మిట్టపల్లి నాగి, కోప్పురావురి శబరినాథ్, మరికంటి శివ, కొమరనేని కిరణ్, కన్నెగంటి నాగేశ్వరరావు, ఆది ఆనందరావు, మోదుగు లక్ష్మయ్య, ధర్నా రాజశేఖర్, బండారు నాగరాజు, పెద్దపోలు లక్ష్మయ్య, ఏదునూరి శ్రీను(బుజ్జి), మెరుగు వెంకటి, తోటకూర వీరబాబు, నారపోగు రవి, షేక్ రహీమ్(పండు), తాటి వెంకట్, వేల్పుల కిరణ్, తెజవాత్ బాలమ్మ, తేజావత రవి, గుత్తికొండ వీరబాబు, పమ్మి వెంకటేశ్వర్లు, మున్న యాదవ్, షేక్ పాషా, కాకాటి ఏసు, అమర్లపూడి అఖిల్, తదితరులు పాల్గొన్నారు..

## హీరో రాజ్ తరుణ్ పై కేసులో లావణ్యకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : హీరో రాజ్ తరుణ్‌పై కేసు నమోదైన కేసులో లావణ్యకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. శుక్రవారం నార్సింగి పోలీసుస్టేషన్‌లో హీరోరాజ్ తరణ్ తనను మోసం చేశాడంటూ లావణ్య అనే యువతి కేసు పెట్టడంతో ఫిర్యాదుకు సంబంధించి ఆధారాలు ఇవ్వాలని 91 సిఆర్పీసి కింద పోలీసులు నోటీసులు ఇచ్చారు. వివరాల ప్రకారం లావణ్య విమెన్ ఆఫీసర్ కు 4 పేజీల ఫిర్యాదు కాపీ ఇచ్చి వెళ్ళింది. అదే విధంగా ఈ కంప్లైంట్ కూడా ఫిర్యాదు కూడా ఫార్మాట్ లో లేదు. హీరో రాజ్ తరుణ్ తో పాటు మరికొందరి పై లావణ్య ఆరోపించారు. ఇందుకు స్పందించిన తేదీలు, సమయం, ప్లేస్ ఇలాంటి వివరాలేవీ ఫిర్యాదులో పేర్కొనలేదు. ఈ విషయంపై లావణ్యకు నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణ లావణ్యకు నోటీసులు ఇచ్చారు. అయితే ఈ నోటీసులకు లావణ్య ఇప్పటి వరకు స్పందించలేదు. కాల్స్ చేసిన ఆ స్పందించడం లేదని తెలుస్తుంది. శనివారం సాయంత్రం వరకు వేచి చూసి, ఒక వేళ లావణ్య నుంచి సరైన స్పందన రాకుంటే తప్పుడు ఫిర్యాదుగా కేసును పరిగణిస్తామని పోలీసులు స్పష్టం చేశారు.

## ములుకనూరులో బాబు జగ్జీవన్ రామ్ కు నివాళులు



హనుమకొండ/భీమదేవరపల్లి/జూలై 06(అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ కూడలిలో స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో పోరాటం చేసి, దేశ మొదటి ఉప ప్రధాని గా, కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా సేవలు అందించారని కొనియాడారు. దేశంలో వెట్టిచాకిరి నిర్మూలించాడని, తపాలా మంత్రిగా పని చేసి, ఊరూరా తపాలా కార్యాలయాలు ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెప్యాల ప్రభాకర్, ద్యాగల సారయ్య, కొలుగూరి రాజు,బండారు సురేందర్, మాట్ల వెంకటస్వామి, నక్క సునీల్, తాళ్లపల్లి మధుకర్, పార్నందుల సురేష్, ఆశీర్వాదం, ఐలయ్య భీమ్ రెడ్డి, సంజీవ్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కి కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి..



ఖమ్మం/వైరా జూలై 6 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణం ప్రతి నియోజకవర్గంలో ఏర్పాట చెయ్యాలని మేనిఫెస్టోలో పెట్టింది కథనుగుణంగా పైలెట్ ప్రాజెక్టుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నియోజకవర్గం లో అదేవిధంగా వైరా నియోజకవర్గంలో కూడా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో ఇక్కడకు రావడం జరిగింది దానికి కావలసిన స్థలాన్ని గతంలో ఉన్న కెవిసిఎం డిగ్రీ కళాశాలను తీసుకోవాలని నిర్ణయించారు. ఈ స్థలాన్ని ప్రభుత్వానికి అందజేసిన యాజమాన్యంతో ఎంతో కృషిచేసి తీసుకొచ్చిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతూ శనివారం ఆ యొక్క స్థల ప్రాంగణాన్ని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి డానియల్, పాలేటి నరసింహారావు, పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, మచ్చ బుజ్జి, కర్నాటి హనుమంతరావు, మరికంటి శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిం చడం జరుగుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మొదటి వార్డులోని శివసాయి నగర్, శివగంగ నగర్ కాలనీలలో రూ.10 లక్షలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు.కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమాన దృష్టితో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ శరత్ చంద్ర, మేయర్ లతా ప్రేమ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, సాగర్ గౌడ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్,

స్థానిక నాయకులు తలారి ప్రేమ్ కుమార్, పాపయ్య యాదవ్, శ్రీనివాస్, గణేష్, ధనుంజయ, కృష్ణ, గజానంద్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్‌తో ప్రమాదం లేదు





- వలంట్రీ సేవలే కమ్యూనిస్టులకు బలం
- ప్రకాశ్ ప్రాజెక్ట్స్ అధినేత బత్తినేని ప్రకాశ్, స్వాతి...
- ప్రభుత్వమే విద్యావైద్యాన్ని బాధ్యతగా తీసుకోవాలి...
- కమ్యూనిస్టు నేపథ్యంతోనే బత్తినేని కుటుంబం సేవలు..
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు...
- బీవీకే- ప్రకాశ్ ప్రాజెక్ట్స్-తానా ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన...
- 300కు పైగా మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు...

ఖమ్మం /తల్లాడ జూల్కై 6 (అక్షరంన్యూస్)

సకాలంలో గుర్తిస్తే క్యాన్సర్‌తో ఎలాంటి ప్రమాదం లేదని ప్రకాశ్ ప్రాజెక్ట్స్ అధినేత బత్తినేని ప్రకాశ్, డైరెక్టర్ బత్తినేని స్వాతి అన్నారు. క్యాన్సర్ మహమ్మారీ ఏటేటా విస్తరిస్తోందని తెలిపారు. సీపీఐ(ఎం) టూటౌన్ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం (బీవీకే)-ప్రకాశ్ ప్రాజెక్ట్స్-తానా ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, హైదరాబాద్ వారిచే శనివారం ఖమ్మంలోని మంచికంటి భవన్‌లో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి విశేష స్పందన లభించింది. 300కు పైగా మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కమ్యూనిస్టు నేపథ్యంతో అభ్యుదయ భావాలతో బత్తినేని కుటుంబం ఆదర్శనీయంగా సేవలు అందిస్తోందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. నెలనెలా ఉచిత మెడికల్ క్యాంప్‌లో భాగంగా ఈసారి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రతినెలా ఏడుచోట్ల శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బీవీకే ఆధ్వర్యంలో ఏడేళ్లుగా హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కరోనా సమయంలో 45 రోజుల పాటు ఐసోలేషన్ సెంటర్ నిర్వహించడం, హెూం క్వారంట్కైన్‌లో ఉన్న వారికి మందులు, ఆహారపదార్థాలు అందించినట్లు వివరించారు. నెలనెలా నిర్వహించే ఏడు శిబిరాల్లో రూ.100కే రూ.3 నుంచి రూ.4వేల విలువ చేసే మందులను అందిస్తున్నట్లు తెలిపారు.

కమ్యూనిస్టు నేపథ్యం...అభ్యుదయభావాలున్న బత్తినేని కుటుంబం

కమ్యూనిస్టు నేపథ్యం... అభ్యుదయ భావాలున్న బత్తినేని నాగప్రసాద్, నీరజ, భీమవరపు పుల్లారావు కుటుంబాలు ఆదర్శవంతమైన సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమని నున్నా నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో ఐటీ హబ్ రావడానికి బత్తినేని ప్రకాశ్, రాకేశ్‌లు కూడా కారణమని అన్నారు. ప్రకాశ్ ప్రాజెక్ట్స్ ద్వారా రెండువేల మంది ఐటీ పరంగా ఉపాధి పొందుతున్నారని తెలిపారు.

వలంట్రీ సేవలే కమ్యూనిస్టులకు బలం: ప్రకాశ్, స్వాతి

కమ్యూనిస్టులు వలంట్రీ సేవల్లో ముందుంటారని ప్రకాశ్ ప్రాజెక్ట్స్ అధినేత బత్తినేని ప్రకాశ్, డైరెక్టర్ స్వాతి అన్నారు. 90వ దశకంలో ప్రతీ ఐదుగురిలో ఒకరు క్యాన్సర్ బారిన పడినట్లు వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూహెచ్‌వో) స్పష్టం చేసిందన్నారు. పరిస్థితి ఇలానే ఉంటే క్యాన్సర్‌లేని ఇల్లంటూ ఉండదన్నారు. 'ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దాన్ క్యూర్' (నివారణ కంటే నిరోధం ఉత్తమం) అన్నారు. 40 ఏళ్లకు పైగా వయస్సు పైబడిన ప్రతీ మహిళా ప్రతీ రెండేళ్లకోసారి క్యాన్సర్ టెస్టు చేయించుకోవాలని సూచించారు. 30 ఏళ్లుగా తమ అమ్మమ్మ బ్రెస్ట్ క్యాన్సర్‌కు వైద్యం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉన్నట్లు స్వాతి తెలిపారు. కాబట్టి సకాలంలో గుర్తించడం వల్ల క్యాన్సర్‌తో ప్రమాదం లేదని తెలిపారు. క్యాన్సర్‌కు భయపడాల్సిన అవసరం లేదని ప్రకాశ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ భీమవరపు పుల్లారావు అన్నారు. రసాయనాలతో కూడిన ఆహారాలు, రంగులతో మిళితమైన ఫాస్ట్‌ఫుడ్స్, కూల్‌డ్రిరక్స్ వంటివే క్యాన్సర్‌కు ప్రధాన కారకాలని వివరించారు.

క్యాన్సర్ మహమ్మారిని తరిమేద్దాం: నీరజ

క్యాన్సర్ మహమ్మారి కారణంగా తమ అత్తగారు 49 ఏళ్ల వయస్సులోనే కాలం చేశారని ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు బత్తినేని నీరజ అన్నారు. తమ నానమ్మ లాంటి పరిస్థితి మరొకరికి రాకూడదనే తమ కుమారులు ప్రకాశ్, రాకేష్ బత్తినేని చారిటబుల్ ట్రస్టు ద్వారా హెల్త్‌క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 1983 సంవత్సరంలో తమ నాన్న మధిర మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వరరావుతో కలిసి కమ్యూనిస్టు పార్టీకి సేవలందించిన విషయాన్ని ఆమె ప్రస్తావించారు. ప్రతీ 9 మందిలో ఒకరు క్యాన్సర్ బారినపడినట్లు డాక్టర్ యలమంచిలి రవీంద్రనాథ్ తెలిపారు. సకాలంలో గుర్తిస్తే 40 శాతం కేసులను నివారించవచ్చని తెలిపారు. తీసుకునే ఆహారం, పొగ పీల్చడం, ఆల్కాహాల్ తీసుకోవడం, జీవనశ్కెలిలో మార్పులే క్యాన్సర్‌ను పెంచిపోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒకే ఒక క్యాన్సర్ హాస్పిటల్ ఉండటం శోచనీయమన్నారు. మహిళలు ప్రతినెలా బ్రస్ట్ టెస్టు చేసుకోవాలని కిమ్స్ హాస్పిటల్ వైద్యులు రజిత తెలిపారు. నెలసరి వచ్చాక నిపుల్ నుంచి తెల్లగా లేదా పచ్చగా ఏద్కెనా కారుతుందంటే కచ్చితంగా టెస్టు చేయించుకోవాలని సూచించారు. ప్రీ క్యాన్సర్ స్టేజీలోనే గుర్తిస్తే జబ్బును నయం చేసుకోవచ్చని తెలిపారు. 50 సంవత్సరాలకు పైబడిన పురుషులు బ్లడ్ టెస్టు ద్వారా క్యాన్సర్‌ను నిర్ధారణ చేసుకోవచ్చని ఆరోగ్య హాస్పిటల్ డాక్టర్ సుధాకర్ చెప్పారు.

బీవీకే జనరల్ మేనేజర్ వై.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేస్ క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్ సంజయ్, కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సీపీఐ(ఎం) రాష్ట్రకమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ర%ఝ%ష్ణీ, మాదినేని రమేశ్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జనత ఆస్పత్రి డాక్టర్ సి.భారవి, వైద్యులు రంజిత్, పిల్లలమర్రి సుబ్బారావు, ఎస్‌కే అఫ్జల్, గోవిందరావు, రామారావు, పడగాల నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, నాయకులు పామర్తి వాసు, ఎం.సుబ్బారావు, వెంకన్నబాబు పాల్గొన్నారు.

## చిన్నారి పిల్లల మధ్య గౌతమ్ సూర్య జన్మదిన వేడుకలు..

అన్నారుగూడెం అంగన్ వాడీ కేంద్రాలకు బీరువాలు వితరణ..

మాజీ సర్పంచ్ మమత, జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు చేతులుమీదుగా పంపిణీ..

ఖమ్మం / తల్లాడ / జులై 6 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు మనవడు దూదిపాళ్ళ రాధిక, లక్ష్మణ్ దంపతుల కుమారుడు గౌతమ్ సూర్య జన్మదిన వేడుకలను శనివారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న 8 అంగన్వాడి కేంద్రాలకు బీరువాలను వితరణగా అందించారు. వాటిని గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తొలుత గౌతమ్ సూర్య జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జన్మదిన వేడుకలు సందర్భంగా చిన్నారులకు బీరువాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సుమారు లక్ష విలువ చేసే బీరువాలను అందించి పేద విద్యార్థులకు అండగా ఉండటం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా హైస్కూల్, అంగన్వాడి కేంద్ర ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జున్ రావు, మారెళ్ళ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, మారెళ్ళ మోహన్ రావు,సెక్రటరీ వేణు అంగన్వాడి టీచర్లు,ఆయాలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజాభవన్ వేదికగా ఇరు రాష్ట్రాల సిఎంల భేటీ

### అధికారులు, మంత్రుల సమక్షంలో సమావేశం

### పరస్పరం పుష్పగుచ్ఛాలతో అభినందనలు

హైదరాబాద్,జూలై6 అక్షరం న్యూస్ :

రెండు తెలుగు రాష్ట్రాల విభజన సమస్యలపై ప్రజా భవన్‌లో ఇద్దరు సీఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు సమావేశమయ్యారు. తొలుత తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాభవన్‌కు చేరుకున్నారు. తరవాత చంద్రబాబు వచ్చారు. ఆయనకు సిఎం రేవంత్ పుష్పగుచ్ఛం అందచేసి గనంగా స్వాగతించారు. చంద్రబాబు కూడా రేవంత్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఇలా మంత్రులు కూడా పుష్పగుచ్చాలు అందించి స్వగతించారు. పరస్పర పుష్పగుచ్ఛాలతో స్వాగత కార్యక్రమం సాగింది. అనంతరం ఇరు రాష్ట్రాల అధికారులు, మంత్రులు, సిఎంలు భేటీ అయ్యారు. ఈ సందర్భందగా తెలంగాణ ప్రముఖ కవి కాళోజీ నారాయణ రాసిన 'నా గొడవ' కవితల సంకలనాన్ని చంద్రబాబుకు రేవంత్ రెడ్డి కానుకగా ఇచ్చారు. ఇకపోతే ఈ సమావేశానికి ఏపీ ప్రభుత్వం తరపున సీఎం చంద్రబాబు, మంత్రులు కందుల దుర్గేశ్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ, మరో ఇద్దరు అధికారులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, చీఫ్ సెక్రటరీ పలువురు ఐఏఎస్ అధికారులు హాజరయ్యారు. జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో శనివారం నిర్వహించిన ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిల కీలక భేటీ ముగిసింది. దాదాపు గంటా నలబై ఐదు నిమిషాల పాటు వీరి భేటీ కొనసాగింది. పది ఏళ్ళుగా పరిష్కారం కాని రాష్ట్ర విభజన సమస్యలపై పరిష్కారానికి ఏపీ, తెలంగాణ సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు కమిటీలు ఏర్పాటు చేయాలని భేటీలో నిర్ణయించారు. మంత్రులతో ఓ కమిటీ, అధికారులతో మరో కమిటీ వేయాలని రెండు రాష్ట్రాల సీఎంలు నిర్ణయం తీసుకున్నారు. మంత్రుల కమిటీలో తెలంగాణ నుంచి పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ఉండే అవకాశం ఉంది. తెలంగాణ సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలకు వెంకటేశ్వరస్వామి ఫొటోను ఏపీ సీఎం చంద్రబాబు బహూకరించారు. చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు విభజన సమస్యల పరిష్కారం కోసం భేటీని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరీ స్వాగతించారు. ప్రజా భవన్‌లో జరుగుతోన్న ఈ భేటీతో తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న పలు అంశాలు పరిష్కారం కానున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు.



# తెలుగు రాష్ట్రాల సమస్యలపై సత్వరం స్పందించాలి

హైదరాబాద్, జూలై 06 (అక్షరంన్యూస్)

పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అయినా పూర్తి మెజార్టీతో బిజెపికి ఉండడంతో గత పదేళ్లుగా బిజెపి చెప్పిన విధంగానే ప్రభుత్వం నడిచింది. ఇంతకాలం దాని మాటే సాగుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది పైచేయిగా ఉంది. ఈ క్రమంలో బడ్జెట్‌కు ముందు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు ప్రధాని మోడీ సహా, కేంద్రమంత్రులను కలిశారు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. విభజన సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. తెలంగాణ పరిస్థితి ఎలా ఉన్నా ఎపి సిఎం చంద్రబాబు మాటకు విలువ ఇస్తారా లేదా అన్నది చూడాలి. నష్టపోయిన ఎపిని ఆదుకోవాలని చంద్రబాబు అభ్యర్థిం చారు. గత రెండ్రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన చంద్రబాబు ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్, నడ్డా తదితరులను కలిసి ఎపికి ఇతోథిక సాయం అందించాలని కోరారు. ఇదే తరహాలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలిసి విన్నవించారు. ఇలాంటి విషయాల్లో ఇక దాటవేత ధోరణులు పనికిరాదు. నేరుగ ఆసాయం అందించాలి. ఇరు తెలుగు రాష్ట్రాల పురోగతికి తోడ్పడాలి. ఇంతుకుముందు మిత్రపక్షాలుగా ఉన్న కొన్ని పార్టీలు కేవలం నామమాత్రంగా ప్రభుత్వంలో కొనసాగాయి. దీంతో మోడీ నిర్ణయాలను ప్రశ్నించలేక పోయారు. ఇప్పుడలా ఉంటుందా లేదా అన్నది త్వరలోనే తేలనుంది. బడ్జెట్ కేటాయింపులతో పాటు, రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలకు ఏ మేరకు విలువ ఇస్తారన్నది కూడా చూడాలి. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీని, కేంద్రమంత్రులను కలిసి పలు అంశాలను ప్రస్తావించారు. ఇవి ఏ మేరకు అమలు చేస్తారన్నది కూడా చూడాలి. గతంలో ఎన్‌డిఎ పక్షాల సమావేశాలు..చర్చలు ఉండేవి. వాజ్‌పేయ్ హయాంలో అన్ని పక్షాలను కలుపుకుని పోయే అవకాశం ఉండేది. పార్టీలో కూడా చర్చలు ఉండేవి. కానీ మోడీ పగ్గాలు చేపట్టాక గత పదేళ్లలో అలాంటి అవకాశం లేదు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏకపక్ష నిర్ణయాలపై ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు. పూర్తి మెజార్టీతో



నరేంద్రమోడీ అధికారం చేపట్టిన తరవాత పదేళ్లుగా ఎన్‌డిఎ పార్టీలకు సంకటంగా మారింది. సొంత పార్టీలోనూ ఆయనను ఎదరించేవారు కరువయ్యారు. దీంతో ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుం టున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టించారు. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది కొంత మెరుగ్గా ఉంది. వారికి ప్రశ్నించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎపి సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నిలదీసే అవాకాశం ఉంది. నితీశ్ కుమార్‌కు కూడా అంతే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలను మోడీ ఎలా పరిష్కరిస్తారో చూడాలి.

అమరావతి నిర్మాణం, పోలవరం, విశ్వాఖ ఉక్కు ఫ్యాక్టరీల విషయంలో వ్యూహం ఎలా ఉండబోతున్నేది చూడాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాల కారణంగానే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారు. అయితే తనకు బలముందున్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు సమయం వచ్చినప్పుడు తమ నిర్ణయం తీసుకంటారని రుజువు చేశారు. దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఇలా ఒంటెద్దు పోకడలతో పోతే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడకుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. తెలంగాణలో బిజెపిని వ్యతిరేకించే వారు మళ్లీ కాంగ్రెస్ పంచన చేరుతున్నాయని, వ్యక్తులు కూడా చేరుతారని గమనించాలి. పప్పు ముద్దంటూ రాహుల్ ను ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన నేతలకు కర్నాటక ఫలితాలు చెంపదెబ్బకొట్టి చూపాయి. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం

కన్నా ప్రజలను గుర్తించి పనిచేసుకుంటూ పోవాలి. ఇకపోతే పెద ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోకపోతే ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ఇకనుంచయినా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై గతంలో టీడీపీ అసంతృప్తి వ్యక్తం చేసినా దానికి తగ్గట్లుగా కార్యాచరణకు దిగలేదు.

వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు అవకాశాలు దక్కడం లేదు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. విపక్షాలు ఏకతాటిపైకి రావడంతో బీజేపీకి కొంత బలం తగ్గింది. పూర్తిస్థాయి మెజార్టీని సంపాదించుకోలేక పోయింది. ఏపీ విభజన జరిగినపుడు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు వేదికపైనే వాగ్దానం చేశారు. దాన్ని అమలు చేయకపోవడం సరైనది కాదు. బీజేపీ సంకీర్ణ ధర్మాన్ని పాటించకుండా బెదరింపు ధోరణిలో ప్రవర్తించింది. మోడీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే దేశంలో బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. అందువల్ల ఇప్పుడు రాష్ట్రాలను, ఎన్‌డిఎ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.. ఇరు రాష్ట్రాల సిఎంలు ఇచ్చిన వినతి పత్రాలపై సత్వర చర్యలు తీసుకోవాలి. అది రాష్ట్రాల పురోగతిలో ప్రభావం చూపగలదు. అందుకు మోడీ వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి.

# పౌరసరఫరాల అక్రమాలపై నజర్

### పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా

హైదరాబాద్,జూలై6 (అక్షరంన్యూస్)

ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ



వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా

వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ

పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

# విశాఖ ఉక్కుపై స్థానిక బిజెపి పోరాడాలి

### కేంద్ర నిర్ణయం అమలు కాకుండా చూడాలి

### కార్మిక సంఘాలు, నేతల డిమాండ్

విశాఖపట్టణం,జూలై6(అక్షరంన్యూస్)

విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు కేంద్ర ప్రభుత్వం దూకుడుగా వెళ్తుండగా, అదే స్థాయిలో కార్మికవర్గం ప్రతిఘటన ఉద్యమాన్ని తీవ్రతరం చేసింది. గత ఐదేళ్లగ ఆప ఓరాటాలు చేశారు. దీనిని అడ్డుకునేందుకు అన్ని పార్టీలు పోరాటం చేస్తున్నాయి. కార్మిక సంఘాలు ఈ విషయంలో ముందున్నాయి. కేంద్రం కార్యరంగంలోకి దిగకుండా సమిష్టిగా పోరాడాయి. ఇప్పుడు ఎపిలో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో పాటు, బిజెపి కూడా భాగస్వామి కావడంతో ఇక బిజెపిపై పెద్ద బాధ్యత ఉంది. ప్రైవేటీకరణ పక్రియ సాఫీగా సాగేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేళ బిజెపి నేతలు దీనిని అడ్డుకోవాలి. ప్రజల ఆందోళనలు పట్టించుకోకుండా ముందుకే వెళ్లాలన్న పట్టుదలతో వెలితే ఎదురుదాడి తప్పక పోవచ్చు. ఈ నేపథ్యంలో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన స్టీల్‌ప్లాంట్ కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనలను కొనసాగిస్తూనే ఉన్నారు. కేంద్రానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నిరసనలు తెలుపుతున్నారు. మరోవైపు కార్మికుల నిరాహారదీక్షలు సాగుతున్నాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీ కరణకు వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమం వేడెక్కుతోంది. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమంలో భాగంగా పోరాట కమిటీ సమాయత్తమవుతోంది. వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో ర్యాలీ నిర్వహించి తమ నిరసనలు తెలియచేస్తూనే ఉంది. ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చేస్తున్న పోరాటాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా సహకరించాలని కార్మికవర్గం కోరుతోంది. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఉద్యమం లో పాల్గొనాలని, రాష్ట్రానికి చెందిన ఎంపీలంతా పార్లమెంట్‌లో ఉక్కు ప్రైవేటీకరణ అంశం లెవనెత్తి, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకునే విధంగా ఒత్తిడి తేవాలని పోరాట కమిటీ విజ్ఞప్తి చేసింది. ఉక్కు మంత్రిత్వ శాఖ నిర్ణయాలతో ఉద్యోగులు, కార్మికుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఎట్టి పరిస్థితు ల్లోనూ ప్రైవేటీకరణ ను అంగీకరించబోమని నినదించాయి. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రకటన వెలువడిన మరుక్షణం నుంచే ఇక్కడ ఉద్యమం ప్రారంభమయింది. ఉక్కు కార్మిక సంఘాలు, వివిధ అసోసియేషన్లు, అధికారుల సంఘాలు కలసి ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీగా ఏర్పడ్డారు. రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ప్లాంట్ ప్రైవేటీకరణపై పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనతో జాతీయ రహదారి దిగ్బంధం లాంటి కార్యక్రమాలు నిర్వహించిన తమ నిరసన తెలిపారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగు తున్నా కేంద్రం పట్టించుకోకుండా సలహాదారుల ప్రకటన చేయడంతో పోరాట కమిటీ భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తోంది. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోను ఆందోళనలు చేశారు. పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి రాజకీయ ప్రముఖులను కలిసి మద్దతు కూడగడతామని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన, ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ స్టీల్‌ను కేంద్రం తెగనమ్ముతంటేఎలా చూస్తూ ఊరుకుంటారని మండిపడ్డారు. విశాఖ కోసం అవసరమైతే బిజెపి నేతలు పదవులు వదలుకోవాలని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. అప్పుడే విశాఖ ఉక్కును కాపాడుకోగలమని అన్నారు. విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ కాకుండా అడ్డుకునే శక్తి వారికే ఉందని చొరవ తీసుకోవాలని, లేకపోతే పశ్చాత్తాపపడాల్సి వస్తుందని చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నోటిఫికేషన్‌ను వెనక్కు తీసుకునేంతవరకు కార్యాచరణ ఉండాల్సిందేనని ఉద్ఘాటించారు. స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యక్ష పోరాటం చేయాలన్నారు.

# ఆర్మ్ స్ట్రాంగ్ కు నివాళులర్పించిన బహుజన సమాజ్ పార్టీ నాయకులు

### ఆర్మ్ స్ట్రాంగ్ ఆశయాలను బహుజన్ సమాజ్ పార్టీ కొనసాగిస్తుంది





వినుకొండ జూలై 6 (అక్షరంన్యూస్) తమిళనాడు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ కి ఘనంగా నివాళు లర్పించారు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేరెళ్ల రాజు. శుక్రవారం రాత్రి 7 గంటలకు తమిళనాడు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్మ్ స్ట్రాంగ్ ని దుండగులు అతికిరాతకంగా చంపారని వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కానీ దేశంలో గాని బహుజనుల మీద ప్రతిరోజు ఎదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజన సమాజ్ పార్టీ ఒక రాష్ట్ర అధ్యక్షున్ని చంపేశారు కేంద్ర మరియు ఆ రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ పార్టీ నాయకులకి భద్రత కల్పించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో ఒక జాతీయ పార్టీ అధ్యక్షుని చంపే స్థితికి వచ్చారంటే సామాన్య దళిత, ముస్లిం,క్రైస్తవ వర్గాలకు రక్షణ లేదని నేటి ప్రభుత్వాలు ప్రతి ఒక్కొక్క దళిత కుటుంబాలకు ఒక్కొక్క లైసెన్స్ తుపాకీలు మంజూరు చేయాలని, యస్ సి యస్ టి అట్రాసిటీ యాక్ట్ లో 41 నోటీస్ ని రద్దు చేసి రక్షణ కల్పించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేరెళ్ల రాజు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వినుకొండ నియోజకవర్గ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ మాసిపోగు ఏసోబు మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్రంలో అంచలంచలుగా ఎదుగుతుందని దీన్ని చూసి ఓర్వలేని మనువాద నాయకులు ఆర్మ్ స్ట్రాంగ్ ని చంపి వేశారన్నారు. ఆర్మ్ స్ట్రాంగ్ ని మాత్రమే చంపారు ఆయన ఆశయాలను చంపలేదని ఆయన ఆశయాలను బహుజన్ సమాజ్ పార్టీ దేశవ్యాప్తంగా కొనసాగిస్తుందని నిందితులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ పల్నాడు జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినుకొండ పట్టణ ఉపాధ్యక్షులు కంభంపాటి నాగ వంశీ, వినుకొండ పట్టణ ప్రధాన కార్యదర్శి వల్లెపు రమేష్ బాబు, వినుకొండ పట్టణ ట్రెజరర్ ఎనుబరి వరప్రసాద్, పట్టణ కార్యవర్గ సభ్యులు పూనూరి జాన్సన్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు ధూపాటి విజయ్ బాబు, పాలెపోగు మురళి, రూబేను తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావు



ఘనంగా 38వ వర్ధంతి నిర్వహించిన ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు

నార్పల జులై06:అక్షరంన్యూస్)బహుజనుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావు ఆశయాలను ఎప్పటికీ మర్చిపోలేమని ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు మీనుగా రామాంజనేయులు పేర్కొన్నారు.శనివారం నార్పల క్రాసింగ్ లోని బాబు జగ్జీవన్ రావు 38వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మీనుగ రామాంజనేయులు మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్రం, పేద ప్రజలకు సంక్షేమ అభివృద్ధిని సాధించి పెట్టిన బాబు జగ్జీవన్ రావ్ ను భారతదేశ పౌరులు ఎప్పటికీ మర్చిపోలేరని కొనియాడారు. చిన్నతనము నుండే ప్రజలకు సేవలందిస్తూ దేశ ఉప ప్రధానిగా న్యాయ పండితుడుగా రాజకీయ కోవిదుడుగా అనేక ఉన్నత స్థానాలను అధిరోహించిన గొప్ప మహనీయులని చాటి చెప్పారు.తుది శ్వాస వరకు పేద ప్రజల కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రావ్ ఆలోచన విధానాలను యువత ముందుకు తీసుకుపోవడానికి ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో సిపిఐ నాయకులు గంగాధర్,గూగూడు సాయి, శోధన పల్లి నారాయణ, రాజు, ప్రసాద్, తుంపెర రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గూగూడుఆలయానికి రూ.25 లక్షలు ఆదాయం



నార్పల జూలై 06అక్షరంన్యూస్)

మండల పరిధిలోని గూగుడు గ్రామంలో వెలసిన శ్రీ కుల్లాయి స్వామి దేవాలయంలో దేవాదాయ శాఖ అధికారులు శనివారం తలనీలాల వేలం పాట నిర్వహించారు. అందులో రూ, 25.65 లక్షలకు పొద్దుటూరు కు చెందిన

శ్రీ నివాసులు వేలంపాటలో దక్కించుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకేతపురం శోభ తెలిపారు.2025 ఉత్సవాల వరకు హక్కులు ఆయనకు వుంటాయని ఈఓ తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు,రాజన్న,జాఫర్, నరసిం హులు, ఆలయ సిబ్బంది లింగా రెడ్డి,జయశంకర్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోసమే కాంగ్రెస్, బిజెపిల విమర్శలు

**అభివృద్ధి అంటే ఏమిటో చూపిన కెసిఆర్**

సిద్దిపేట,జూలై6(((అక్షరంన్యూస్)

ఉమ్మడి ఎపిలో తెలంగాణలో అన్నివర్గాలకు అన్యాయమే జరిగిందని, ఎరువులు, విత్తనాలు, కరెంటు కోసం రోడ్లెక్కిన విషయం తెలిసిందేనని అటవీ అభివృద్ధిశాఖ మాజీ ఛైర్మన్ గజ్వేల్ బిఆర్ఎస్ నేత వంటేరు ప్రతాపరెడ్డి అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి ఎన్నో కొత్త పథకాలను తెచ్చిన కేసీఆర్ ప్రజల గుండెల్లో గూడు కట్టుకొని ఉన్నారన్నారు. ఇంటింటికి మంచినీరు, నిరంతర కరెంట్, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం కెసిఆర్ ఘనత అన్నారు. ఉనికికోసమే కాంగ్రెస్,బిజెపి నేతలు కెసిఆర్‌పై విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఇప్పుడు కావాలనే విమర్శలు చేస్తున్నారని అన్నారు. స్వార్థరాజకీయాల కోసమే బిజెపి విమర్శలు చేస్తున్నారని అన్నారు. ఉనికిని చాటుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఉద్యమ సమయంలో ఆంధ్ర ప్రాంత నాయకులకు వంత పాడుతూ తెలంగాణకు ద్రోహం చేసిన విషయం ప్రజలు ఇంకా మరచిపోలేదని తెలిపారు. రాష్ట్రంలో కెసిఆర్ చేసిన అబివృద్ధిని చూసి ఓర్వలేని వారు విమర్శలు చేస్తున్నాయని వంటేరు విమర్శించారు.

# తేరుకోలేక పోతున్న నిర్మాణ రంగం



కొల్లూరు ఇటుకకు దక్కని ఆదరణ

విజయవాడ,జూలై6(:(అక్షరంన్యూస్) గత ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల్లో చేసిన నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడంతో ఆ పనులు నిలిచిపోయాయి. క్రమేపీ ఇసుక కొరత తీరినప్పటికీ నిర్మాణరంగం తేరుకోకపోవడంతో ఆ ప్రభావం ఇటుక పరిశ్రమపై పడింది. కొల్లూరు మండలంలోని లంకగ్రామాల్లో సుమారు 200 వరకు ఇటుక పరిశ్రమలు ఉన్నాయి. గత మూడు నాలుగేళ్లుగా ధర పలుకగా నేడు కొనుగోళ్లు బాగా తగ్గిపోవడంతో ధరలు సగానికి సగం పడిపోయాయి. గత సీజన్‌లో తీసిన ఇటుకలు బట్టీల రూపంలో కల్లాల్లోనే ఉండటంతో పరిశ్రమదారులు ఇటుక ఉత్పత్తిని తగ్గించేశారు. గత సీజన్‌లో 50 లక్షల ఇటుకలు తీసిన వారు నేడు 20 లక్షల ఇటుకలను మాత్రమే ఉత్పత్తి చేసేందుకు సిద్ధమయ్యారు. మరి కొంతమంది గత 7-8 నెలలుగా ఇటుకల విక్రయాలు లేకపోవడం, ధరలు క్షీణించడంతో నష్టపోయిన పరిశ్రమదారులు ఇటుకతీతకు ప్రస్తుత సీజన్‌లో స్వస్తి పలికారు. ఇటుక పరిశ్రమపై ఆధారపడిన వేలాదిమంది కూలీలు ఈ సీజన్‌లో ఉపాధి కోల్పోయారు. ఇటుక ఉత్పత్తిని పరిశ్రమదారులు సగానికి పైగా తగ్గించి గతంలో కంటే తక్కువ మంది కూలీలతో ఇటుక ఉత్పత్తి చేయిస్తున్నారు. కూలీలకు ఉపాధి లేకపోవడంతో చేసేదిలేక పరిశ్రమదారుల వద్దకు వెళ్లి కొంతకూలీ తగ్గించి అయినా పనులు చూపించాలని కోరుతుండటం గమనార్హం! కొల్లూరు ఇటుక పరిశ్రమల్లో పనిచేసేందుకు పరిసర గ్రామాల నుంచే కాకుండా విశాఖపట్నం, తూర్పు గోదావరి, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల నుంచి వేలాది మంది కూలీలు ఇటుక తీతకు వలస వస్తారు. ప్రస్తుత సీజన్‌లో వలస కూలీల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఇటుక విక్రయాలు తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా వ్యవస్థపైనా పడింది. పరిశ్రమల్లో ఉత్పత్తి చేసిన ఇటుకను చేరవేయడంపై 300కు పైగా లారీలు, 500కు పైగా ట్రాక్టర్లు ఆధారపడి ఉన్నాయి. ఇటుక రవాణా లేకపోవడంతో వాటిపై ఆధారపడి జీవించేవారికి ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇటుక ఉత్పత్తి చేస్తే లక్ష ఇటుకలకు రూ.లక్షన్నర వరకు నష్టం వస్తున్నట్లు పరిశ్రమదారులు చెబుతున్నారు. ఒక్క ఇటుక తయారీకి నాలుగున్నర రూపాయలు ఖర్చవుతుంది. ప్రస్తుతం ఒక ఇటుకను మూడు రూపాయలకు మాత్రమే విక్రయించడం వల్ల నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇటుక తయారీ చేసి కాల్చిన తర్వాత కొన్ని ఇటుకలు చిట్యాలుగా, దూతరాయిగా అవుతాయని వాటిని తక్కువ ధరకే విక్రయించాల్సి వస్తుందని చెబుతున్నారు. ఇవన్నీ లెక్కేస్తే లక్ష ఇటుకలు తయారుచేస్తే రూ.లక్షన్నర నష్టపోవాల్సి వస్తుందని పరిశ్రమదారులు వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులు భవిష్యత్తులోనూ కొనసాగితే ఇటుక పరిశ్రమ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సిఎంల భేటీపై బిఆర్ఎస్ అక్కసు

**సమస్యలు పరిష్కారం కావడం వారికి ఇష్టం లేదు**

**గత పదేళ్ల పాలనా కాలమే ఇందుకు నిదర్శనం**

**కెసిఆర్ తీరు దారుణంగా ఉందన్న తీన్మార్ మల్లన్న**

హైదరాబాద్,జూలై6(అక్షరంన్యూస్)

ఇరు తెలుగు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించే విదంగా ఇద్దరు సిఎంలు భేటీ కావడం శుభపరిణామమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. ఇరు రాస్ట్రాల ప్రజలు కలిసిమెలసి జీవించాలన్న ఆకాంక్ష ఇండదలో ఉందన్నారు. రాష్ట్ర విభజన నేపథ్యంలో పరిష్కారం కానీ

సమస్యలపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, రేవంత్‌రెడ్డి.. శనివారం సాయంత్రం ప్రజాభవన్‌లో భేటీ అవుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హైదరాబాద్‌లో స్పందించారు. ఇలా ఈ ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీ శుభసూచకమని తెలుగు రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నారన్నారు. రాష్ట్రాలు విడిపోయినా.. అన్నదమ్ముల వలె విభజన హామీల పరిష్కారం కానీ అంశాలు పరిష్కారం కోసం ఈ చర్చ జరుగుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రం పట్ల ఉన్న ప్రేమ అందరికీ అర్థమవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు తెలుగు ముఖ్యమంత్రులు మాట్లాడుతుంటే.. దీనిని రాజకీయంగా ఉపయోగించుకొని బురద చల్లాలని బీఆర్ఎస్ పార్టీ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు. సీఎంల భేటీ..



కేసీఆర్‌తోపాటు ఆయన పరివారానికి నచ్చడం లేదన్నారు. గత ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్‌లు పదేళ్ళు స్వార్థ రాజకీయాల తప్ప.. సమస్యల పరిష్కారం కోసం కనీసం చర్చ కూడా చేయలేదని ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న గుర్తు చేశారు. అలాగే నగరి ఎమ్మెల్యే ఆర్కే రోజా ఇంట్లో చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమ చేస్తా అని సీఎం కేసిఆర్ గతంలో చెప్పారన్నారు. అయితే కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తెలంగాణలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపారని.. మరి ఆ విషయాన్ని నేడు ఇంతగా రచ్చ చేయడం చూస్తుంటే.. హంతకులే సంతాపం తెలిపినట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతల వైఖరిపై తీన్మార్ మల్లన్న నిప్పులు చెరిగారు. పార్టీలు వేరు, ప్రభుత్వాలు వేరని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల ఆకాంక్షల కోసం పని చేస్తుందన్నారు. ఆంధ్రా నుంచి రావాల్సిన వాటా వదిలిపెట్టి ఇక్కడి సంపద అక్కడికి బీఆర్ఎస్ నేతలు తరలించారని ఆరోపించారు. ఇక బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఇప్పటికైనా ప్రతిపక్ష పాత్ర పోషిస్తే బాగుంటుందని తీన్మార్ మల్లన్న ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇరు రాష్ట్రాల సీఎంలా భేటీని వివాదం చేయాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ నేతల వైఖరిపై మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ఆర్థిక, భూ దోపిడీ చేసిందని.. ఆ పార్టీ ప్రజా సమస్యలపై ఎప్పుడు ఆలోచన చేయలేదన్నారు. అంతేకాదు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను.. కుక్కలు చింపిన విస్తరి చేశాడంటూ కేసీఆర్‌పై తీన్మార్ మల్లన్నా ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. కేసిఆర్ పార్టీ దినదిన గండం అన్నట్లు సాగుతుందన్నారు. కేసిఆర్ గతంలో చేసిన పాపాలను సీఎం రేవంత్ రెడ్డి కడగల్సిన పరిస్థితి ఉందన్నారు. గతంలో సీఎంలు కేసిఆర్, జగన్‌లు చీకటి భేటీ లయ్యేవారన్నారు. ప్రతి దానిలో కేసిఆర్ కుటుంబం రాజకీయ ప్రయోజనాలు చూస్తుందన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం ప్రజల ప్రయోజనాలు చేస్తున్నారని వివరించారు. తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజల తరుపున తీన్మార్ మల్లన్న ధన్యవాదాలు తెలిపారు.

# ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై వెనక్కు

**కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెఎల్పి నేత మహేశ్వర్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,జూలై6(అక్షరంన్యూస్)

ఓటమి భయంతో సర్పంచ్ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం లేదని బీజేఎల్పీ నేత మహేశ్వరరెడ్డి తెలిపారు. లోకల్ బాడీలు లేకపోతే కేంద్రం నుంచి నిధులు రావని తెలిసినా కూడా ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ఏడు నెలల నుంచి జీతాలు రావడం లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ప్లలె బాట కార్యక్రమానికి వెళ్లాలన్నారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులతో ప్లలె ప్రగతిని నడుపుతోందన్నారు. కాంట్రాక్టర్లు, మంత్రుల కంపెనీలకు

ఇవ్వడానికి నిధులు ఉంటాయని.. పారిశుద్ధ్య కార్మికుల జీతాలు ఇవ్వడానికి చేతులు రావని మహేశ్వర రెడ్డి విమర్శించారు. ఒబీ రికార్డ్ అయిన 12 వందల కోట్ల రూపాయల సర్పంచ్ బిల్లులు ఇంత వరకు రాలేదని.. మిడ్ డే మిల్స్ కార్మికులకు కూడా ఏడు నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని మహేశ్వరరెడ్డి తెలిపారు. బీఆర్ఎస్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రుల భేటీలో తెలంగాణకు చిన్న నష్టం జరిగినా ఊరుకునేది లేదన్నారు. తెలంగాణ స్పీకర్ కనబడటం లేదని.. ఆయనకు పంపించిన రిజిస్టర్ పోస్టులు తిరిగి వస్తున్నాయని తెలిపారు. అసెంబ్లీ అడ్రస్ తప్పని.. కావాలనే తిప్పి పంపుతున్నట్లు తెలుస్తోందని మహేశ్వరరెడ్డి పేర్కొన్నారు. స్పీకర్ తప్పించుకుని తిరిగినా కూడా అసెంబ్లీ సమావేశాల్లో దొరుకుతారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపైన ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశామని మహేశ్వర్ రెడ్డి తెలిపారు.




## మందకొడిగా పన్ను వసూళ్లు

**బకాయిలు రాబట్టడంలో నిర్లక్ష్యం**




హైదరాబాద్,జూలై6(అక్షరంన్యూస్)

జంటనగరాల్లో ఇంటిపన్నుల వసూళ్లు మందగించాయి. గ్రామాలు, పట్టణాల్లో ఇంటిపన్ను వసూళ్లు మందకొడిగా సాగుతున్నాయి. పట్టణాలు విస్తరించడం,కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడ్డా ప్రజల ఆదాయవనరులు పెరగడం లేదు. దీంతో పట్టణాల్లో వ్యాపారాలు చితికి పోతున్నాయి. పురపాలికలు రోజురోజుకు విస్తరిస్తుండగా, ఆ మేరకు ఆదాయం రావడం లేదు. పట్టణం అభివృద్ధి చెందడంతో పాటు ఓవైపు మాల్స్, వ్యాపార సముదాయాలు, మరోవైపు ఇళ్ల నిర్మాణాలు పెరుగుతున్నాయి. కానీ ఆ స్థాయిలో ఆదాయం మాత్రం పెరగడం లేదు. మున్సిపాలిటీల పరిధిలోని దుకాణాల విషయంలో కొందరు అద్దె చెల్లిస్తుండగా, మరికొందరు పెండింగ్‌లో పెట్టడంతో మునిసిపల్ ఆదాయం దెబ్బతింటోంది.లీజుకు తీసుకున్న వారు పెద్ద మొత్తంలో సబ్ లీజుకు దుకాణాలను ఇచ్చుకుంటున్నారు. దీనివల్ల కూడా రావలసిన ఆదాయం రాకుండా పోతోంది. మునిసిపాలిటీకి పన్నుల వసూలు కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఈ ఏడాది ఆస్తి పన్ను, దుకాణాల అద్దె, కొళాయిల పన్ను కలుపుకుని 50 శాతానికి మించి వసూలు కాలేదని సమాచారం. పన్ను వసూళ్ళలో నిర్లక్ష్యం వహించడం వంటి కారణాల వల్ల మునిసిపాలిటీకి రావాల్సిన మేర ఆదాయం రావడం లేదని తెలుస్తోంది. మాల్స్, వ్యాపార సముదాయాలు, ఇళ్ల నిర్మాణాలు విస్తరిస్తుండటంతో పట్టణం రోజురోజుకు పెరుగుతోంది. అయితే ఆ స్థాయిలో ఆదాయం మాత్రం రావడం లేదు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు సమకూర్చా లంటే పన్నుల రూపంలో ప్రజలు ఆదాయం చెల్లించాల్సి ఉంది. అధికార యంత్రాంగం నిర్లిప్తత, కింది స్థాయి ఉద్యోగుల ఉదాసీనత కారణంగా సరైన అస్సెస్‌మెంట్ చేయకపోవడం వల్లే పట్టణం పరిగినంత వేగంగా ఆదాయం పెరగడం లేదని తెలుస్తోంది.మునిసిపాలిటీకి ఆదాయం ఆస్తి పన్ను, మునిసిపల్ దుకాణాల అద్దదె రూపంలో వస్తుంది. వ్యాపార, వాణజ్య సముదాయాలు, మాల్స్, ఆస్పత్రులు, అపార్ట్‌మెంట్‌లు, సినిమా థియేటర్లు, విద్యాసంస్థలు, షోరూంల నుంచి ఆదాయం ఎంతో రావాలి.

## కొనుగోళ్లు జరక్క కంది రైతుల అవస్థలు

**పెట్టుబడులు రాక అన్నదాతు ఆందోళన**

రంగారెడ్డి,ఫిబ్రవరి6(అక్షరంన్యూస్)

అష్టకష్టాలు పడి పండించిన పంటను సైతం రైతన్న అమ్ముకోలేక దిగాలు పడుతున్నాడు. రేయింబవళ్లు కష్టపడి, ఎకరాకు 10వేల నుంచి రూ.20వేలు పెట్టుబడి పెట్టి పండించిన పంటకు ధర అందక రైతన్న కుదేలవుతున్నాడు. మద్దతు ధరకైనా అమ్ముకుందామంటే కొనేవారు లేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారు. నిన్నటి దాక పత్తి అమ్ముకోవడానికి అష్టకష్టాలు పడిన రైతులు నేడు కందులు విక్రయించడానికి అవస్థలు పడుతున్నారు. మార్కెట్లలో రాశులు పోసి కొనేవారికోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం, ప్రారంభించిన చోట కొనుగోలు లేక రైతులు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. గతంలో కందులు హాకాసంస్థ ఆధ్వర్యంలో కొనుగోలు చేసేవారు. ఇప్పుడు హాకాసంస్థ కొనుగోలు చేయట్లేదు. దాంతో కందుల కొనుగోలు బాధ్యతను మార్కెఫెడ్ సంస్థకు అప్పగించారు. అటు సహకార సంఘాల సిబ్బంది ఎన్నికల హడావుడిలో ఉండటంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చోట కూడా కందులు కొనుగోలు చేయడం లేదు.

## తగ్గిన ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లు

**నాణ్యతా లోపమే అంటున్న జనం**




విజయంవాడ, జూలై 6 (అక్షరంన్యూస్)

పట్టణంలో మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిన ఆన్‌లైన్ ఫుడ్ బిజినెస్ ఇప్పుడు అమాంతంగా పడిపోయింది. ప్రస్తుతం ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లు గతంతో పోలిస్తే 40 శాతంపైగా పడిపోయాయి. నాణ్యతా లోపమే దీనికి కారణమని తెలుస్తోంది. ఆన్‌లైన్ ఆర్డర్లతో హోటళ్ల వ్యాపారం మూడుపువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా పెద్దఎత్తున సాగింది. అయితే ఈ ముచ్చట ఏడాది గడవకముందే తీరిపోయింది. ఏడాది క్రితం గుంటూరులో ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ చేసే సంస్థలు ప్రవేశించాయి. విశేష ఆదరణ పొందాయి. ఒక్క వినియోగదారులకే కాకుండా హోటళ్లకు కూడా విపరీతమైన వ్యాపారాన్ని సమకూర్చిపెట్టాయి. అయితే ఏడాది తిరక్కుండానే ఆన్‌లైన్ ఆర్డర్లు భారీగా తగ్గిపోయాయి. ఒకప్పుడు ఏ వీధిలో చూసినా, ఏ హోటల్ ముందు చూసినా రెండు ప్రఖ్యాత సంస్థల డెలివరీ బాయ్స్ దర్శనమిచ్చేవారు. కానీ ప్రస్తుతం వారి కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. క్రమంగా ఈ మార్పు వచ్చిందని వ్యాపారులు కూడా అంగీకరిస్తున్నారు. నలుగురు కలిస్తే ఆర్డర్ ఇప్పించేలా వ్యవస్థ సృష్టించబడింది. ఈ క్రమంలోనే క్వాలిటీ, క్వాంటిటీ పడిపోయాయని ఆరోపణలు వచ్చాయి. దీంతో వినియోగదారులు అసంతృప్తి చెందారు. డెలివరీలు తగ్గించి నేరుగా హోటళ్ల నుంచి తెప్పించుకునేందుకే ఇష్టపడుతున్నారు. ఇదే విషయంపై డెలివరీ బాయ్స్‌ను అభిప్రాయం అడగ్గా పార్శిల్ అంటే నాణ్యత విషయంలో రాజీపడ్డారని, అదే విధంగా సాధారణంగా ఇచ్చే పరిమాణం కన్నా తగ్గించారని హోటల్స్‌లో కూడా వారి వద్దకు వచ్చే వినియోగదారుల కోసం ఒక రకం వంట, ఆన్‌లైన్ వారి కోసం ప్రత్యేకంగా మరో వంట తయారు చేశారని దీంతో ఆర్డర్లు తగ్గిపోయాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. వినియోగదారులు మాత్రం పెరగలేదు. కారణాలు అర్థం కావడం లేదని కొందరు హోటళ్ల యజమానులు వాపోయారు.

# రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

- బిజెపి, బిఆర్ఎస్ కార్పోరేటర్ల ఆందోళన
- మేయర్ పోడియం చుట్టుముట్టి రాజీనామాకు డిమాండ్
- ప్లకార్డులు ప్రదర్శించిన బిఆర్ఎస్ కార్పోరేటర్లు



హైదరాబాద్,జూలై6(((అక్షరంన్యూస్)

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని సమస్యలను ఏకరవు పెట్టారు.బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ ,బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశిరచింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు.150 మంది కార్పొరేటర్లలో ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు. మరో ఇద్దరు ఎర్రగడ్డ, గుడిమల్కాపూర్ కార్పొరేటర్లు చనిపోయారు. ప్రస్తుతం 47 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు 41 మంది, బీజేపీకి 39, కాంగ్రెస్‌కు 19 మంది సభ్యులున్నారు.

దాదాపు నాలుగున్నర నెలల తర్వాత జరుగుతున్న కౌన్సిల్ సమావేశంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అన్ని పార్టీలకు సంబంధించి 23 ప్రశ్నలతో సుదీర్ఘంగా చర్చ సాగేలా సభ సిద్ధమైంది. ఈ క్రమంలో సమావేశం ప్రారంభం కాగానే.. బీఆర్ఎస్ కార్పొరేటర్ల నిరసనతో సభ రసాభాసగా మారింది. అనంతరం నగరంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేదని.. మేయర్ సహా అధికారులు చోద్యం చూస్తున్నారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర నేతలు సైతం జీహెచ్ఎంసీ పరిధిలోని సమస్యలు ఏకరవు పెట్టారు. వానా కాలం సమీపించినా నాలాల్లో పూడిక తీత పనులు జరగట్లేదని ఆందోళనకు దిగారు. చెరువులు కబ్జాకు గురవుతున్నాయని.. ఖాళీ పైపులు, గుర్రపు డెక్కలతో కొందరు కార్పొరేటర్లు నిరసన తెలిపారు. ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. సమస్యల పరిష్కారానికి డిమాండ్ చేశారు.

# దేవభూమిలో వరదబీభత్సం

- కొండచరియలు విరిగి ఇద్దరు మృతి
- హైదరాబాద్‌కు చెందిన వారిగా గుర్తింపు

నైనిటాల్,జూలై6(((అక్షరంన్యూస్)

దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. దీంతో పలు చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. చమోలీ జిల్లాలో చోటుచేసుకున్న ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యాత్రికులు మృతిచెందినట్లు అక్కడి పోలీసులు వెల్లడించారు. కర్ణప్రయాగ, గౌచర్ మధ్యలోని బద్రీనాథ్ నేషనల్ హైవేపై శనివారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్‌కు చెందిన నిర్మల్ షాహీ (36), సత్య నారాయణ (50) బద్రీనాథ్ ఆలయాన్ని దర్శించుకుని బైక్‌పై తిరిగొస్తుండగా.. మార్గమధ్యంలో కొండచరియలు విరిగి వారిపై పడ్డాయి. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాలను శిథిలాల నుంచి బయటకు తీసి పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భారీ వర్షాల కారణంగా ఉత్తరాఖండ్ వ్యాప్తంగా ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. అటు కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ నేషనల్ హైవే పలు చోట్ల ధ్వంసమై రాకపోకలు నిలిచిపోయాయి. రుద్రప్రయాగ్-కేదార్‌నాథ్ జాతీయ రహదారిపై కూడా రాకపోకలను నిలిచాయి. శని, ఆదివారాల్లోనూ భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు. ముందజాగ్రత్త చర్యగా రుద్రప్రయాగ్‌లో అన్ని స్కూళ్లకు నేడు సెలవు ప్రకటించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# కాంగ్రెస్‌లో చేరిన మరో బిఆర్ఎస్ ఎమ్మెల్యే

**బండ్లను కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్**



హైదరాబాద్,జూలై6 ((అక్షరంన్యూస్)

ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవని బీఆర్ఎస్ కు వరుస షాకులు తగులుతున్నాయి. మొన్న ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ చేరగా... తాజాగా మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డిల సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. కాంగ్రెస్ లోకి బండ్ల చేరికతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క అలంపూర్ స్థానం మినహా బీఆర్ఎస్ ఖాళీ అయ్యింది. అలంపూర్ నుండి విజయుడు బీఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఏడురుగు ఎమ్మెల్యేలు చేయిని అందిపుచ్చుకున్నారు.

# కాళేశ్వరం ఇంజనీర్లను విచారించనున్న కమిషన్

హైదరాబాద్,జూలై6((అక్షరంన్యూస్)

కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ హౌస్ ఇంజినీర్లను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. లక్ష్మి, సరస్వతి, పార్వతి పంప్‌హౌస్ ఇంజినీర్లను కమిషన్ ప్రశ్నించనుంది. ఈ మూడు పంప్‌హౌస్‌లకు చెందిన సీఈ నుంచి ఏఈఈల హోదాల్లో పనిచేసే ఇంజినీర్లు సోమవారం కమిషన్ ఎదుట హాజరుకానున్నారు. కాళేశ్వరానికి సంబంధించిన దస్త్రాలు ఇవ్వాలని ఇదివరకే ప్రభుత్వానికి కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రెండు వారాల్లోగా అన్ని దస్త్రాలు అప్పగించాలని స్పష్టం చేసింది. విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నుంచి తుది నివేదికలు కోరింది. పుణెలోని సీడబ్ల్యూపీఆర్‌కు తమ ప్రతినిధిని పంపించి కమిషన్ అధ్యయనం చేయించింది. నిపుణుల కమిటీ నుంచి కూడా పీసీ ఘోష్ కమిషన్ నివేదిక కోరింది. అఫిడవిట్ల పరిశీలన తర్వాత నోటీసులు జారీ చేయనుంది.

# నలుగురు సభ్యుల చోరీ ముఠా అరెస్ట్

హైదరాబాద్,జూలై6(((అక్షరంన్యూస్)

శామీర్‌పేట్‌లోని చోరీలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. నలుగురు సభ్యులను ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని శామీర్‌పేట్ పోలీసులకు అప్పగించారు. వ్యాపారవేత్తలు, సినిమా నిర్మాతల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు తెలిపారు. కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ముఠా సభ్యులు శామీర్‌పేట్ పోతాయిపల్లి గ్రామంలోని ఓ వ్యాపారి నివాసంలో చోరీకి ముఠా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని... దాని భగ్నం చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ముఠా సభ్యుల నుంచి కత్తులు, మూడు ద్విచక్రవాహనాలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మరో నలుగురు పరారీలో ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

# సికింద్రాబాద్-గోవా మధ్యనేరుగా బైవీక్లీ

**రైల్వే శాఖ నిర్ణయంపై కిషన్ రెడ్డి కృతజ్ఞతలు**



హైదరాబాద్,జూలై6((అక్షరంన్యూస్)

తెలుగు రాష్ట్రాలనుంచి గోవా వెళ్లే ప్రయాణికులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామా(గోవా) వెళ్లేందుకు కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించనుంది. దీంతో ఇక నేరుగా గోవాకు సర్వీస్ అందుబాటులోకి రానుంది. రైల్వేశాఖ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతు తెలిపారు. ఇప్పటివ రకు వారానికి ఒక రైలు 10 బోగీలతో సికింద్రాబాద్ నుంచి బయలుదేరి గుంతకల్ చేరుకుని అక్కడ తిరుపతి నుంచి గోవాకు వెళ్లే మరో 10 బోగీలతో కలిపి ఒక నూతన రైలుగా మారి గోవాకు ప్రయాణం సాగించేది. ఇది కాకుండా కాచిగూడ - యలహంక మధ్య వారానికి 4 రోజులు ప్రయాణం సాగించే రైలుకు గోవాకు వెళ్ళే 4 కోచ్‌లను కలిపేవారు. ఈ 4 కోచ్ లను తిరిగి గుంతకల్ వద్ద షాలిమార్ - గోవా మధ్యన తిరిగే రైలుకు కలిపి ప్రయాణం సాగించేవారు. ఇప్పుడు సికింద్రాబాద్-వాస్కోడగామా (గోవా) మధ్య బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభిస్తున్నట్లు రైల్వేశాఖ ప్రకటించడంతో ప్రధాని మోదీ, రైల్వే శాఖమంత్రి అశ్వినీవైష్ణవ్‌లకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ చుట్టపక్కల ప్రాంతాల నుంచి గోవా వెళ్లే పర్యటకుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో నూతన సర్వీసు అందుబాటులోకి రావడం పట్ల ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్-గోవా బై-వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సికింద్రాబాద్, కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూల్ సిటీ, డోన్, గుంతకల్, బళ్లారి, హోస్పేట, కొప్పల్, గడగ్, హుబ్బళ్లి, ధార్వాడ్, లోండా, క్యాసిల్ రాక్, కులెం, సాన్వోర్డెమ్, మడగావ్ జంక్షన్లలో ఆగుతూ.. వాస్కోడగామా చేరుకుంటుందని రైల్వేశాఖ వెల్లడించింది.

# ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

**తొలిసారెను సమర్పించిన వైదిక కమిటీ**



విజయవాడ,జూలై 6((అక్షరంన్యూస్)

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి కనకదుర్గమ్మ సన్నిధిలో ఆషాడ మాసోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈరోజు నుంచి ఆగస్టు 4 వరకు ఈ మాసోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి వైదిక కమిటీ సభ్యులు తొలిసారెను సమర్పించారు. మేళ తాళాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారికి కమిటీ సభ్యులు సారెను సమర్పించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, జాకెట్, చలిమిడి, గోరింటాకును భక్తులు సమర్పించారు. ఆషాడ మాసం తొలిరోజు కావడంతో ఇంద్రకీలాద్రి భక్తులతో కిక్కిరిసింది. ఆషాడ మసోత్సవాల సందర్భంగా నెలరోజుల పాటు ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడనుంది. అలాగే అమ్మవారికి శివస్వామి సారెను సమర్పించారు. 116 మంది భక్తులతో కలిసి వచ్చి అమ్మవారికి సారెను సమర్పించారు. ఆషాడ మాసం నెలరోజుల పాటు అమ్మవారికి భక్తులు సారెను సమర్పించనున్నారు. ఆషాడ మాసోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. దుర్గమ్మను సారెను సమర్పిం చేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు.

# రుణ సహకారంతోనే రైతన్నల సేద్యం

**బ్యాంకుల తీరుతో సకాలంలో అందని రుణాలు**




నిజామాబాద్,జూలై6((అక్షరంన్యూస్)

పంటరుణాల పంపిణీలో జిల్లాలో కనీసం 50శాతం మంది రైతులకు కూడా చేరడం లేదన్న విమర్శలు ఉన్నాయి. మరోవైపు పంటరుణ పరిమితి అమలు లేకపోగా కిసాన్‌క్రెడిట్ కార్డులు ఊసేలేదు. రైతు ఖాతాలో బ్యాంకర్లు రుణం నిధులను జమచేసిన తరువాత రైతు వాడుకున్న మొత్తానికే వడ్డీ చెల్లించాలి. రైతుకు ఒకేసారి నిధులు అవసరం ఉండవు. పంట సాగునుంచి చివరి వరకు దఫాలుగా నిధులు అవసరం ఉంటాయి కాబట్టి ఖాతాలో నుంచి కార్డుద్వారా అవసరం ఉన్నపుడు తీసుకుని తిరిగి ఖాతాలో జమచేసే వీలుండాలి. దీనివల్ల రైతులకు ఎప్పుడూ నిధులు అందుబాటులో ఉంటాయి, వడ్డీ తగ్గుతుంది. పంటకాలంలోనైనా తమకు పంటరుణాలు దక్కుతాయని అన్నదాతలు ఆశలు పెంచుకున్నారు. జిల్లాలో సన్న, చిన్నకారు రైతులే అధికంగా ఉండగా వీరికి ప్రభుత్వం అందించే పంటరుణాలే ఆధారం కానున్నాయి. గతకొన్ని సీజన్లుగా పంటరుణాల పంపిణీ లక్ష్యానికి దూరంగానే నిలిచిపోతుండగా కౌలు రైతులకు సైతం పంటరుణాల పంపిణీ దరిచేరడం లేదు. రైతులకు ఒకేసారి రుణమొత్తాన్ని చెల్లించి ఒకేసారి వసూలు చేస్తున్నారు. మరోవైపు పంటరుణ పరిమితి ఒక్కో పంటకు ఒక్కో రకంగా ఉంటున్నా ఈ పరిమితి మేరకు ఇవ్వడం లేదు. జిల్లాలో జాతీయ, గ్రామీణ, సహకార బ్యాంకులుండగా వీటిద్వారా రైతులకు రుణాలను అందిస్తున్నారు. కొన్ని బ్యాంకుల్లో పంటరుణాల మంజూరు, రెన్యూవల్స్ రైతులకు తలకుమించిన భారంగా మారుతోంది. మరోవైపు జిల్లాలో కౌలురైతులుంటారు కాబట్టి వీరికికూడా వచ్చే వానాకాలం పంటరుణాన్ని దరిచేర్చేలా చర్యలుండాలి. కనీసం వచ్చే పంటకాలంలోనయినా వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసినపుడే రైతులకు పంటరుణాల పంపిణీ లక్ష్యం నెరవేరుతుంది. రైతులకు పంట రుణంతో పాటుగా స్వల్ప, దీర్ఘకాలిక, భూమి అభివృద్ధి, బావుల తవ్వకం, మోటార్లు, పైపులైన్లకు కూడా రుణాలను మంజూరివ్వాల్సి ఉంటుంది.

# నిధులు పక్కదారి పట్టాయి

హైదరాబాద్,జూలై6(అక్షరంన్యూస్)

: రెండున్నర దశాబ్దాల కాలంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు సుమారు రూ.70 వేల కోట్లు పక్క దారి పట్టాయని ఎమ్మార్పీఎస్ నేతలు అన్నారు. దళిత, గిరిజనుల సంక్షేమంపై గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చాలాకాలం తరవాత దళితుల సంక్షేమం గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. ఇదిలావుంటే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధతపై చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్ష కమిటీని ఢిల్లీకి తీసుకెళ్లాలని ఎమ్మార్పీఎస్ నేతలు డిమాండ్ చేశారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# భద్రాద్రి అభివృద్ధిపై పడని అడుగులు

**మాస్టర్‌ప్లాన్ వెనక్కి పోయినట్లేనా?**

**పట్టింపు లేని నేతలు**



భద్రాద్రికొత్తగూడెం,జూలై6((అక్షరంన్యూస్)

యాదాద్రి తరహాలోనే భద్రాద్రిని కూడా అద్భుత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దే సంకల్పానికి ముహూర్తం కుదరడం లేదు. మరోవైపు పోలవరంతో భద్రాద్రికి ముప్పు అన్న ఆందోళన వస్తోంది. ఈ రెడు విషయాలపై ఎలాంటి స్పందనా కానరావడం లేదు. మరోవైపు భద్రాద్రి రక్షణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్‌ప్లాన్ రూపకల్పన పై గతంలో భద్రాచలానికి వచ్చి అధికారులు,నాటి మంత్రి తుమ్మల తదితరులతో చర్చించి, పలుసూచనలు చేశారు. ఆలయ అధికారులు, దేవస్థానం పండితులు, స్తపతులతో కలిసి భద్రాద్రి అభివృద్ధి మాస్టర్ ప్లాన్ గురించి చర్చించారు. కానీ అవన్నీ పక్కకుపోయాయి. తుమ్మల రాజకీయంగా ఇప్పుడు మళ్లీ బలంగా ఉన్నందున ఆయన దీనిని ముందుకు తీసుకుని వెళ్లాలని అన్నారు. గతంలో ప్రకటించిన వంద కోట్ల అభివృద్ధి నిధులతో చేపట్టబోయే పనుల కోసం ప్రస్తుతం మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని స్థానికులు కోరుతున్నారు. యాదాద్రి లాగా భద్రాద్రిని పునర్నించాలని కోరుతున్నారు. భద్రాద్రి ఆలయాన్ని జాతీయస్థాయిలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలన్నదే తెలంగాణ ప్రభుత్వ సంకల్పంగా ఉందని నాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించారు. ఇప్పుడు ఆయన కూడా మంత్రిగా ఉన్నందున చొరవ తీసుకోవాలని అన్నారు. ఏళ్లు దాటినా కార్యాచరణ గడపదాటలేదు. ఇక్కడ ఏటా శ్రీరామ నవమి, సీతారామ చంద్రస్వామి కల్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అయినా ఆలయ అభివృద్ధి ప్రణాళిక మాత్రం ముందుకు సాగడం లేదు. ఆలయ అభివృద్ధిని చేపట్టి భద్రాద్రిని పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దాలని స్థానికులుకోరుతున్నారు.

## ,సినిమాను తలదన్నే యాక్షన్ సీన్స్

**- మఫ్టీలో వెళ్లి..మైండ్ బ్లాక్ చేసి పేకాట రాయుళ్ల అరెస్ట్**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -06(అక్షరం న్యూస్ ):** మారు వేషంలో నేరస్తుల డెన్‌కు వెళ్లి.. వారిని పట్టుకోవడం సినిమాల్లో చూస్తుంటాం.. అచ్చం అలానే సిరిసిల్ల సీఐ మొగిలి ముస్తాబాద్ పోలీస్ సిబ్బంది . అలాంటి చాతుర్యాన్నే ప్రదర్శించి పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని నివ్వేరాపోయేలా చేశారు. ముస్తాబాద్ మండల పరిధిలోని బంధనకల్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం ఉండటంతో సీఐ మొగిలి. పోలీసులు సమీప ప్రాంతానికి చేరుకున్నారు. విధుల్లో ఉన్న దుస్తులతో వెళ్తే పారిపోతారని. మారుమూల ప్రాంతాలలో ఉండే మనుషుల తీరు మడతాలు పడ్డ దుస్తువులు, లుంగీలు ధరించి డెన్ చేరుకొని పేకాట రాయుల్ని పట్టుకోని నగతు ను స్వాధిన పర్చుకున్నారు. ఒకనొక సందర్భంలో రహదారి వెంటc వెళ్లే వారు వారు దరించిన దుస్తువులను చూసి బీహారి కూలీలు అనుకోవడం ఆశ్చర్యానికి గురి చేసింది వేషధారణలో సిఐ కూడా పాలు పంచుకోవడం కోస మెరుపు.

## ఆగిన గల్ఫ్ గుండె





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -06(అక్షరం న్యూస్ ):** పొట్ట కూటి కోసం, కుటుంబ పోషణ భారమై గల్ఫ్ దేశానికి వెళ్లిన ముస్తాబాద్ మండలం వెంకయ్య కుంటకు చెందిన పిట్ల మహేష్(45)శుక్రవారం సౌదీ లో గుండె పోటుతో మృతి చెందాడు. మరణ వార్త విన్న కుటుంబీకులు దుఃఖ సాగరంలో మునిగారు. మృతుడు గత 12 సంవత్సరాలనుండి గల్ఫ్ వెలుతున్నాడని ఇటీవల 5నెలలు కింద ఇంటికి వచ్చి వెళ్లాడని స్థానికులు తెలిపారు.అకాల మరణంతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి.మృతునికి భార్య కావ్య,కుమార్తె నేహా కుమారుడు నవనీత్ సంతానం కలరు మృతుని కుటుంబం ను ముస్తాబాద్ గల్ఫ్ సామాజిక కార్యకర్త జనగామ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు దీటి నర్సింలు, పుల్లూరి రవీలు మృతుని కుటుంబం వద్దకు వెళ్లి ఓదార్చారు. సౌదీ లో మృతి చెందిన మహేష్ మృత దేహన్నీ ఇండియా తీసుకరావడానికి విదేశాంగ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చొరువ చూపాలని కోరారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఎస్సై అశోక్ రెడ్డికి సన్మానం



**ఓదెల/ పెద్దపల్లి జులై 06(అక్షరం న్యూస్):** పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఓదెల గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం పొత్కపల్లి ఎస్సైజి అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించినారు. కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ఓదెల గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతి సత్యనారాయణ. ఉపాధ్యక్షులు నాగల మల్యాల రమేష్ చారి. ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వర్లు. కోశాధికారి నాగుల మల్యాల లక్ష్మణాచారి. నాగవె ల్లి శ్రీమన్నారాయణ. సలహాదారులు బ్రాహ్మండ్లపల్లి భీమయ్య. సభ్యులు నాగవె ల్లి శ్రీనివాస్. నూతి ప్రతాప్. రాజేందర్. తదితరులు ఉన్నారు.

## శనిగరం అంగన్వాడి కేంద్రంలో పోషణ వేళా



**కోహెడ సిద్దిపేట జులై 06(అక్షరం న్యూస్):** కోహెడ మండలం శనిగరం అంగన్వాడి కేంద్రంలో పోషణ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదు సంవత్సరాల పిల్లల ఎదుగుదలను పరిశీలించి తల్లిదండ్రులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, ఏఎను ఆశకార్య కర్తలు,తదితరులు ఉన్నారు.

## మానవతా దృక్పథం చాటుకున్న డాక్టర్ శాంత





**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/జులై6(అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామ గిరిజన తండా కు చెందిన మహిళ అనిత మతిస్థిమితం కోల్పోయి లింగన్నపేట గ్రామానికి వచ్చి అటు ఇటు తిరుగుతున్న సమయంలో గ్రామస్తులు పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయగా పోలీసులు వచ్చి ఆమెను గమనించి హాస్పిటల్లో చేర్పించారు. హాస్పిటల్ సిబ్బంది ఆమెను చెకప్ చేసి వివరాలు అడగగా ఆమె కొత్తపెల్లి తండా వాసినిఅని తెలిపింది రెండు రోజుల నుండి అన్నం తినలేదని తెలుపగా.కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శాంత.తాను తెచ్చుకున్న టిఫిన్ బాక్సులు ఆమెకు అందించి ఆకలికి తీర్చాగా.బిజెపి నాయకులు బోధసు స్వామి తన ఫోన్లో ఫోటో చిత్రీకరించారు సాటి మహిళ కష్టాన్ని గుర్తించిన సిహెచ్ఓ మానవత దయ గుణాన్నికి అభినందనలు తెలుపుతూ డాక్టర్ అంటే ప్రాణం పోసేవారు అందుకే ఆ వృత్తిలో ఉన్నవారిని దేవుడితో పోలుస్తారని వారు తెలిపారు.

# పచ్చదనం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి





**జ్యోతి నగర్ జులై 6 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా శనివారం 23 వ డివిజన్ భీముని పట్నం , ఆటో నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడం జరుగుతు%శీ%దని అన్నారు . ఇంట్లో నాటిన మొక్కలతో పాటు ఇంటి బయట సమీపంలో నాటిన మొక్కలను కూడా సంరక్షించాల్సిన భాద్యత ఇంటి యజమాని తీసుకోవాలని కోరారు. చంటి బిడ్డలలాగే మొక్కలకు కూడా పేర్లు పెట్టి సాకాలని సూచించారు. చెత్త ఆరు బయట రోడ్లు , కాలువల్లో పడవేయవద్దని కోరారు. ఇంటి ఆవరణతో పాటు పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని సూచించారు . డివిజన్ లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగు పరచాలని ఆదేశించారు. కాలువల్లో పూడిక పేరుకుపోవడం వలన వర్షాకాలంలో ఇళ్ళల్లోకి నీళ్ళు వస్తున్నాయని వెంటనే తగు చర్య తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యమైన బ్లీచింగ్ పౌడర్ చల్లి ఈగలు , దోమలు పెరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రాంతంలో స్థానికంగా ఏళ్ల తరబడి నివసిస్తున్న వారికి స్థల పట్టాలు ఇవ్వాలని తహశీల్దార్ ను ఆదేశించారు. స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కొరకు రూ 5.00 లక్షలు తమ ప్రభుత్వం అందిస్తుదని అన్నారు. ఈ సందర్భంగా వాడ వాడలా తిరుగుతూ సమస్యలు పరిశీలించి తగు చర్య తీసుకోవలసిందిగా సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డివిజన్ లో అభివృద్ధి పనులకు ఎన్ టి పీ సి సంస్థ సహకరించాలని కోరారు. ప్రజల నుండి వినతులు స్వీకరించిన అనంతరం చిలకలయ్య గుడి ఆవరణలో మొక్కలు నాటారు. నగర పాలక సంస్థ కార్యాలయంలో సమీక్షా సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కూడా డివిజన్ లో కొన్ని ప్రాంతాల్లో ఎం ఎల్ ఎ తో పాటు పర్యటించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఎ పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ ,కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్,ముస్తఫా , తహశీల్దార్ కుమార స్వామి తో పాటు ట్రాన్స్ కో , ఎన్ టి పి సి , పోలీస్ అధికారులు,పలువురు నాయకులు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం**

. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో విభాగాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంలో వివిధ పథకాల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. పనుల్లో వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆస్తి పన్ను వసూళ్లు శాతం కూడా పెరగాలని రెవెన్యూ విభాగం అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పారిశుద్ధ్య విభాగం అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ , మున్సిపల్ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు , నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖలకి కళ్ళు తెరిపిస్తున్న వడ్లూరి దుర్గయ్య

**- మున్సిపాలిటీ,ఆర్ అండ్ బీ గుంతలు మరమ్మతు చేయకున్నా , గుంతలు పూడ్చిన ఆటో దుర్గయ్య**

**-గుంతలు పుడ్చుతూ ఆదర్శంగా నిలుస్తున్న ఆటో దుర్గయ్య**

**-ఇప్పటికయినా శాశ్వతంగా గుంతలని మరమ్మతు చేయాలని కోరుతున్న ప్రజలు**



**చొప్పదండి /కరీంనగర్, జులై 06 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని విధ్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని ప్రధాన రోడ్డు పై గల గుంతలను చొప్పదండి పట్టణానికి చెందిన వడ్లూరి దుర్గయ్య అలియాస్ ఆటో దుర్గయ్య మొరం పోసి పూడ్చినాడు. చొప్పదండి పట్టణం లోని ప్రధాన రోడ్లపై ఎక్కడ గుంత వున్నా ఈ ఆటో దుర్గయ్య ఎక్కడన్నా వున్న మట్టిని గాని, మొరం ను గాని తన ఆటోలో తీసుకువచ్చి ఆయొక్క గుంతలని పూడ్చి అందరికే ఆదర్శం గా నిలుస్తున్నాడు. వేలు, లక్షల రూపాయలు జీతం తీసుకునే ఉద్యోగులె తమకు ఇచ్చిన పనిని, చేయాల్సిన పనిని నెమ్మదిగా, నిర్లక్ష్యం గా పని చేసే కొందరు ఉద్యోగులు వున్న ఈ కాలంలో గుంతలను పూడ్చినందుకు ఎవరూ ఎటువంటి డబ్బులు ఇవ్వకున్నా గుంతలను పుడుచుతున్న దుర్గయ్యను అందరూ ప్రశంశిస్తున్నారు..

రెండు మూడు సంవత్సరాలనుండి ఇక్కడ గుంతలు అయి ఆ గుంతల వలన వాహనదారులు ప్రమాదం లకి గురి అవుతున్నారు. అలాగే ఈ గుంతలని తప్పించి అవతలి వైపు నుంచి వాహనాలు వెళ్ళటం వలన కూడా అదే వైపు నుంచి వచ్చే వాహనం లను ఢీకొనడం వలన కూడా ప్రమాదం లు జరుగుతున్నాయి. ఇలా ప్రమాదం లు జరిగి గత రెండు సంవత్సరాలనుండి పలువురు చనిపోవడం, తీవ్ర గాయాలకి గురి కావటం కూడా జరిగింది.అయితే ఈ గుంతలని పూడ్చి మరమ్మతు చేయాల్సిన రోడ్లు భవనాల శాఖ వారు గాని, ఇటు రోడ్డు చొప్పదండి మున్సిపల్ పరిధిలో వుంది కాబట్టి ఇటు మున్సిపల్ వాళ్ళు కూడా గుంతలను పూడ్చలేదు. చివరికి ఈరోజు ఆటో దుర్గయ్య విధ్యుత్ సబ్ స్టేషన్ సమీపంలోని గుంతలను పూడ్చినాడు. అయితే ఈ మొరం తో పూడ్చిన గుంతలు కొన్ని రోజుల వరకే వుండే అవకాశం ఉండటం వలన రోడ్లు భవనాల శాఖ వారు గాని ఇటు మున్సిపల్ వారు గాని తారు, కంకరతో గుంతలని శాశ్వతం గా మళ్ళీ గుంతలు కాకుండా మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

# బీజేఎంసీలో నీటి సరఫరాలో అధికారుల నిర్లక్ష్యం

**- మండిపడ్డ కార్పొరేటర్ సాగర్‌గౌడ్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ :** జలమండలి అధికారులు నీటిని సరఫరా చేయడంలో విఫలమవుతున్నారని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ సాగర్‌గౌడ్ మండిపడ్డారు. నీటిని సమయానికి విడుదల చేయడం లేదు కానీ బిల్లులు మాత్రం వసూలు చేయడం పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శనివారం మాట్లాడుతూ ఒక్క ఇంటికి నీళ్లు రావాలంటే ఆరు రోజులు పడుతుందన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించకపోతే వడ్డీతో సహా వసూలు చేస్తున్నారనిఆగ్రహం వ్యక్తం చేశారు. జలమండలి మేనేజర్ నీళ్లు సమయానికి ఇస్తామని చెప్పి హామీ ఇచ్చి నీటిని మాత్రం సమయానికి ఇవ్వడం లేదన్నారు. నీళ్లు ఎందుకు వదలడం లేదని ప్రశ్నిస్తే నీళ్లు లేవని సమాధానం చెబుతున్నారని అన్నారు. నీళ్లు లేవు అని సమాధానం చెబుతూనే ట్యాంకర్ల నింపుకొని అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. సమయానికి నీళ్లు వదలకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కార్పొరేటర్ సాగర్ గౌడ్ అన్నారు. అధికారులకు ఫోన్లు చేసినా స్పందించడం లేదని మండిపడ్డారు. కార్పొరేటర్ ఫోన్ చేసినా జలమండలి అధికారులు స్పందించడం లేదంటే సాధారణ ప్రజలు ఫోన్‌చేస్తే పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. రెండు గంటలకు వదిలాల్సిన నీరు సాయంత్రం 4:30 దాటిన అధికారులు నీళ్లు వదలడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సమయానికి నీళ్లు మాత్రం వదలరు కానీ బిల్లులు మాత్రం ఇష్టం వచ్చినట్టు వసూలు చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సక్రమంగా నీటి సరఫరా చేయాలని కోరారు.సమయానికి నీళ్లు వదలేకపోతే సోమవారం స్థానికులతో కలిసి జలమండలి కార్యాలయం ముందు ధర్నా చేస్తానని హెచ్చరించారు.

# రాజుల కుంట, నాగన్న కుంట జాయింట్ సర్వేకు ఆటంకం కలిగిస్తే కటిన చర్యలు

**- ఆర్డీవో: మన్నె ప్రభాకర్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జులై 6/అక్షరం న్యూస్:** ఎల్లారెడ్డి మండల పరిధిలోని రా జుల కుంట, నాగన్న కుంట కట్ట ఆక్రమణకు గురైందని, నాగన్న కుంట కట్టను దర్జాగా క బ్జా చేసి ఆయకట్టు రైతులు తమ పొలాల లోకి వెళ్లకుండా కబ్జాదారులు కంచే వెయ్య డం తో రైతులు ఎమ్మెల్యే మదన్మోహన్ రా వుకు, కలెక్టర్ కు ఆర్డీవో కు ,ఇరిగేషన్ శాఖ అధికారులకు పిర్యాదు చెయ్యడంతో వా రు స్పందించి రాజుల కుంట, నాగన్న కట్ట జాయింట్ సర్వే కు ఇరు శాఖల అధికారు లు సర్వేయర్ లతో శనివారం సర్వే నిర్వ హించారు.కబ్జాకు గురైన కుంటల సర్వేకు కబ్జా దారులవాగ్వాదంతో, నీటి పారుదల శాఖ అధికారికి ఎలా సర్వే చేస్తారు మేం వేసిన కంచే ను మా అనుమతి లేకుండా ఎందుకు తొలగించారని కబ్జా దారులు నీ టిపారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ తో వాగ్వా దంపెట్టుకున్నారుదానితో ఏఈశ్రీకాంత్.తన పై అధికారులకు సర్వే చేయకుండా అడ్డు కుంటున్నారని చర వాణిలో తెలియ చె య్యడం తో, హుటహుటిన ఆర్డీవో మన్నె ప్రభాకర్ పోలీసు బందబస్తుతో సర్వే నిర్వ హిస్తున్న స్థలం వద్దకు రావడం తో కబ్జా దా రులు వెనక్కి తగ్గారు. ఆర్డీవో మన్నె ప్రభా కర్ కబ్జాకు గురైన నాగన్న కుంట కట్టను వాటికి ఉన్న తుంలను,కాలువలను పరి శీలించారు. అనంతరంరాజుల కుంట లో జేసీబీ లతో పెద్ద గుంతలను తవ్వి మట్టి కట్టను ఏర్పాటు చేసిన విషయాన్ని గమ నించి కుంటలో నుండి మట్టిని తవ్వకుండా చర్యలు చేపట్టాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీ నివాస్ కు ఆర్డీవో మన్నే ప్రభాకర్ ఆదేశిం చారు. రాజుల కుంట నుంచి ఎవరైనా మొ రం తరలిస్తే వారి పై కఠినచర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. ఈ జా యింట్ సర్వే పూర్తి అయ్యేవరకు రైతులు కబ్జా చేసిన వారు సర్వేను అడ్డుకోవద్దని ఎవరైనాఅడ్డుకోవడానికి ప్రయత్నిస్తే వారి పై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అ ప్పటివరకు పోలీసు బందోబస్తు నిర్వహిం చాలని ఏ ఎస్సై నర్సింగరావుకు సూచిం చారు.రాజుల కుంట జాయింట్ సర్వే నీటి పారుదల శాఖ వారు పూర్తి చేశామని, రెవె న్యూ శాఖ తరపున సర్వే చేపట్ట వలసి ఉందని ఇరిగేషన్ అధికారి శ్రీకాంత్ తెలిపా రు. ఈ సర్వేలో ఇరిగేషన్ శాఖ ఆర్ ఐ రషీ ద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సర్వేయ ర్ అభిలాష్,ఇరు శాఖల సిబ్బంది పాల్గొ న్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావుకి బోకే ఇచ్చిన బిఆర్ఎస్ మాజీ జడ్పిటిసి వంగళ

**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా జులై 6 అక్షరం న్యూస్:** తాజాగా ఎమ్మెల్సీలు బిఆర్ఎస్ కు బిగ్ షాక్ ఇచ్చారు. ఏకంగా ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ లో చేరిన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ దీపాదాస్ మున్ని సమక్షంలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు ని కాల్వ శ్రీరాంపూర్ మండల జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఎమ్మెల్సీ భానుప్రసారావు కాంగ్రెస్ లో చేరితే బిఆర్ఎస్ నాయకులు బొకే ఇచ్చి స్వాగతం పలకడం ఏంటి అని పలువురు నాయకులకు చర్చ నీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, మాజీ ఉపసర్పంచ్ సుదాటి కరుణాకర్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఇబ్రహీం మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# మార్కెట్ కమిటీ సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ ఆవేదన



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జూన్ -06(అక్షరం న్యూస్ ):** మార్కెట్ కమిటీ సిబ్బంది కష్టాలు వర్ణణాతీతం. మార్కెట్ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బంది కి జీతాలు రాక అష్టకష్టాలు పడుతున్నారు. ఒకటికాదు.. రెండు కాదు.. ఏకంగా మూడు నెలలుగా జీతాలు అందడం లేదు నిరంతరం సేవలందిస్తూ వస్తున్నామని కానీ మూడు నెలల నుంచి జీతాలు రాక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని సిబ్బంది చెప్పుకొస్తున్నారు. మూడు నెలలుగా జీతాలు రాకపోవటంతో తమ కుటుంబాలు పస్తులు ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం.. స్పందించి తమకు జీతాలివ్వాలని వారు వేడుకొంటున్నారు

# దేశ సమైక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ

**- బీజేపీ మండల అధ్యక్షుడు మేరుగు ఆంజగౌడ్**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -06(అక్షరం న్యూస్ ):** కశ్మీర్‌కు ప్రత్యేక అధికారాలు, స్వయం ప్రతిపత్తిని తీవ్రంగా వ్యతిరేకించి, ఆర్టికల్ 370 రద్దు కోసం ఉద్యమించి, దేశ సమైక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన గొప్ప దేశభక్తుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ అని ముస్తాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు మేరుగు ఆంజగౌడ్ అన్నారు.శనివారం భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ పార్టీ కార్యాలయం లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ మహనీయుడి సేవలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏక్ దేశ్ మే దో విధాన్, ధో ప్రధాన్, ధో నిషాన్ నహీ ఛలేంగే అంటూ నినదిస్తూ, నెహ్రూ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సైద్ధాంతిక కట్టుబాట్లకు అనుగుణంగా అఖండ భారత్ కోసం పోరాటం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేరుగు అంజాగౌడ్, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్లమల్లారెడ్డి,బీజెవైయం మండల అధ్యక్షుడు కుడుకల జనార్ధన్, కొల కృష్ణ,చీకోటి మహేష్,జంగ ప్రభాకర్ రెడ్డి,గూడ బాల్ రెడ్డి దీటి సత్తయ్య,పప్పుల శ్రీకాంత్ లు పాల్గొన్నారు.



# మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పెద్ద పీట





**- మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలి**

**- సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -06(అక్షరం న్యూస్ ):** మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోవాలనీ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.శనివారం ముస్తాబాద్ మండల కేంద్రం లో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ మట్ట రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కుట్టు మిషన్ ఉచిత శిక్షణ కేంద్రము ప్రారంభం,దానికి కావలసిన వనరులు, శిక్షణ పొందిన మహిళలకు శిక్షణ పత్రం అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న మహిళల అభ్యున్నత కోసమే ఏర్పాటు చేసినయని మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రు.500 రూపాయలకే గ్యాస్ 2500 చేపట్టారని గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అప్పుల వలన మహాలక్ష్మి పథకం చేయలేకపోతున్నామని త్వరలో ఈ మహాలక్ష్మి పథకం న్ని అమలు చేస్తామన్నారు గతంలో మహిళా సంఘాలకు ఐదు లక్షల వడ్డీ లేని రుణాలను ప్రస్తుతం 10లక్షలు రూపాయలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ దే అన్నారు. ప్రధానమంత్రిగా పనిచేసినటువంటి మన్మోహన్ సింగ్, పీవీ నరసింహారావు మహిళల కోసం పావలా వడ్డీ పథకాలను తీసుకువచ్చిన ఘనత వారిది అన్నారు గత ప్రభుత్వం ఏ ఒక్కరికి పావలా వడ్డీ వర్తింప చేయలేదని...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దశలవారీగా అందజేస్తుందని అన్నారు సిరిసిల్ల నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన కేటీఆర్ పావలా వడ్డీకి సంబంధించిన 60 కోట్లు వారి నెత్తిమీద పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు మహిళలకు 33 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ దేనిని మహిళల స్వావలంబన సాధికారత పై కాంగ్రెస్ కు ఎంత శ్రద్ధ ఉందో ఆలోచన చేయాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు బీడీ కార్మికులుగా బీడీలను చుడుతూ వాళ్ళ అనారోగ్యం కు గురి అవుతున్నారని మహిళల సాధికారత స్వావలంబన కోసం అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతూ వారికి నూతన నైపుణ్యము, తో కూడిన వివిధ వాటిలో నేర్పడానికి అనే సంస్థలు ముందుకు వచ్చాయని వాటిలో టీడీఎఫ్ లాంటి సంస్థ తోడ్పాటు అందివ్వడం సంతోషం అన్నారు అంతేకాకుండా ఆర్ వి ఎం క్లాత్ మహిళా సంఘాలకు అందజేసి వారికి స్వయం ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు గత ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల అప్పులను చేసిపోయారని... సంవత్సరానికి 70 వేల కోట్ల వడ్డీ కడుతున్నారని తెలిపారు రాష్ట్ర మొత్తం లో వచ్చే ఆదాయం 1,25,000 కోట్లే అని పుట్టినరోజు ఈశ్వర్ రెడ్డి అండగా ఉండి ముందుకు సాగుతున్నారని అన్నారు ఆడపడుచులు నిబద్ధత నియంత్రణతోనే సమాజం ముందుకు పోతున్నారని అన్నారు అటు ప్రభుత్వం ఇటు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగపరచుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

**మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి: టీడీ ఎఫ్ మట్ట రాజేశ్వర్ రెడ్డి**

మహిళలు నైపుణ్యాన్ని సాధించి ఆయా రంగాల్లో నిలదొక్కుకోనీ మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాల తెలంగాణ డెవలప్మెంట్ ఫోరంఅధ్యక్షులు మట్ట రాజేశ్వర్ రెడ్డి అన్నారు (టీడీఫ్) తెలంగాణ డెవలప్మెంట్ ఫోరంను 1999 లో ఏర్పాటు చేసి తెలంగాణ ఉద్యమం కోసం పాటుపడిన సంస్థ అని తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత కూడాఅనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టమని తెలిపారు,,రైతులకు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి అనేక కార్యక్రమాలు చేపట్టామని వారికి కావలసిన అధునాతన యంత్రాలతో పాటు సేద్యం మెలుకువలు, పై అవగాహనాకార్యక్రమాలు పోయిన పంట కు అధిక వర్షాలు కురిసిన నేపథ్యంలో రైతులకు టార్పిన్లు అందజేశామని అన్నారు ఇంతే కాకుండా కోవిడ్ సమయంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని మారు మూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలను గుర్తించి మౌలిక వసతులు సదుపాయం చేపట్టామని తెలిపారు మహిళ సాధికారత కోసం స్వయం సంఘ సభ్యులు వారి కాళ్ళ మీద వారు నిలబడి ముందుకు పోవాలని ఉద్దేశంతో శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ విజ్ఞప్తి మేరకు 3 లక్షల కుట్టు మిషన్లు ఇదివరకే ఇవ్వడం జరిగిందని శిక్షణ ఇస్తున్న నేపథ్యంలో అవసరమైన కుర్చీలు టేబుళ్లు యంత్రాలు కావాలని కోరడం తో వాటిని అందజేస్తున్నామన్నారు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారందరూ కూడా స్వయంగా ఎదగాలనిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలు స్కూల్ విద్యార్థుల యూనిఫామ్ కుట్టడానికి ఇచ్చి వారికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నార అన్నారు. సేవ చేయడానికి గాన డెవలప్మెంట్ ప్రోగ్రాం ఎప్పుడు ముందంజలో ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, మాజీ సర్పంచ్ ఓరుగంటి తిరుపతి, కొండం రాజి రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్, దీటి నర్సింలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తలారి నర్సయ్య కలకొండ కిషన్ రావు, తోట ధర్మేందర్, మట్ట రమణ రెడ్డి,కరెడ్ల కొండల్ రెడ్డి,కొప్పు రమేష్ ఆరుట్ల మహేష్ రెడ్డి బాను , నరేష్, కరుణాకర్, విజయ్. తెలంగాణ డెవలప్మెంట్ ఫోరమ్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి వినీల మహిళా అధ్యక్షురాలు వాణి,సెట్విన్ మేనేజర్ సిద్దిపేట అమీనా. వెంకటేశ్వర ఫౌండేషన్ ప్రెసిడెంట్ సునీత సెక్రెటరీ కరెడ్ల తిరుమల్ రెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కార్ క్షమాపణచెప్పాలి

**- ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**

**- బీ ఆర్ ఎస్ వీ మండల అధ్యక్షులు యండి నవాజ్**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -06(అక్షరం న్యూస్ ):** అక్రమంగా అరెస్టు చేసిన వారందరిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలి. ఉద్యోగ నియామకాలు చేపట్టడంలో.. జాబ్ క్యాలెండర్ ప్రకటించడంలో అట్టర్ ఫ్లాప్ అయినందుకు వెంటనే నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు క్షమాపణలు చెప్పాలి అని ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ వీ మండల అధ్యక్షులు యండి నవాజ్ , డిమాండ్ చేశారు శుక్రవారం తెలంగాణ నిరుద్యోగులు హైదరాబాద్ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ దగ్గర తలపెట్టిన "నిరుద్యోగ మార్చ్" జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగులను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి నిర్బంధం చేయాలని చేసిన తీరును ఖండిస్తూ ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ యూత్, విద్యార్థి నాయకత్వం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పటు చేశారు ఓవైపు ప్రజాపాలన అని ప్రచారం చేసుకుంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల గొంతులను అణగదొక్కే కుట్రలకు పాల్పడుతున్నదనీ అన్నారు.శాంతియుతంగా నిరసన తెలిపే హక్కులు కూడా నిరుద్యోగులకు లేదా? ఇది ప్రజాపాలన కాదు..ముమ్మాటికీ అప్రజాస్వామ్యపాలననే అని, నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించేదాకా పోరుబాట లో ముందు ఉంటామని హెచ్చరించారు . ఇప్పటికైనా నిరుద్యోగులతో చర్చలు జరిపి హామీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్, యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, యూత్ పట్టణ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, శీలం వెంకటేష్, అదిల్, భాను, హరీష్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



## కొండాయ్య పల్లి వాసి నాగరాజు తుమ్మలకి డాక్టరేటు



**చొప్పదండి/ కరీంనగర్,జులై 06 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లోని గంగాధర మండలం కొండాయపల్లి గ్రామానికి చెందిన తుమ్మల నాగరాజుకు డాక్టరేట్ పట్టా పొందడం పట్ల గ్రామ ప్రజలు,యువకులు హర్షం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన తుమ్మల నాగరాజుకు ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి హైపర్‌స్పెక్ట్రల్ శాటిలైట్ డేటాను ఉపయోగించి కరీంనగర్, ఆదిలాబాద్‌లో మైనింగ్ ఏరియా కారణంగా క్షీణత ప్రాంతాన్ని అంచనా వేయడం అనే అంశంపై ప్రొపెసర్ ఏ. నర్సింగ్ రావు, జియాలజి డిపార్ట్మెంట్ నేతృత్వములో పరిశోధన చేసినందుకు నాగరాజు తుమ్మల కి డాక్టరేటు లభించింది. ఈ పరిశోధన ఉస్మానియా విశ్వవిద్యాలయము నుండి మొట్ట మొదటిది కావడము విశేషము. సైంటిస్ట్స్ , ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ ఇలాంటి రీసెర్చ్ ప్రాజెక్ట్స్, భవిష్యత్తు ప్లానింగ్ కొరకు నాసాకు, ఇస్రోకి , మైనింగ్ మినరల్స్ , అగ్రికల్చర్,ఎన్విరాన్మెంటల్ మొదలగు డిపార్ట్మెంట్లకు ఉపయోగపడుతాయి. నాగరాజుకు డాక్టరేట్ పొందడం పట్ల కొండాయపల్లి గ్రామ ప్రజలు నాగరాజుకు అభినందనలు తెలియజేశారు.

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /జులై -06(అక్షరం న్యూస్ ):** కుల రహిత సమాజం కోసం జీవితాంతం కృషి చేసిన బడుగు బలహీన వర్గాల నేత,కేవలం దళితుల కోసమే కాదు అన్ని వర్గాల వారి అభ్యున్నతి గురించి ఆలోచించిన మహనీయుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య అన్నారు. శనివారం ముస్తాబాద్ మండల కేంద్రం లో బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పటు చేసిన కార్యక్రమ ముకు ముఖ్య అతిథిగా విచ్చేసారు.ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, సమతావాదిగా, తన పాలనా దక్షతతో దేశానికి విశేష సేవలందించారని తెలిపారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు పోవాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ జెడ్పిటిసి గుండం నర్సయ్య కొండం రాజు రెడ్డి మామిండ్ల ఆంజనేయులు కొప్పు రమేష్ ఉచిడి బాల్ రెడ్డి కరెడ్ల కొండల్ రెడ్డి కలకొండ కిషన్ రావు షాదుల్ పాప కదిరే సత్యం గౌడ్ అనిల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీతక్కపై కాదు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టండి

**- మంత్రి సీతక్క పై ఆరోపణలు చేస్తే సహించం**

**- షేక్ సల్మాన్ పాషా మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు**



**మహబూబాబాద్/పాఖాల్ కొత్తగూడ/ జులై 06/ అక్షరం న్యూస్:** ప్రజా నాయకురాలు, నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడే ప్రజా నాయకురాలు మంత్రి సీతక్క పై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సోషల్ మీడియా చేస్తున్నటువంటి దుష్ప్రచారాన్ని మరియు సీతక్క పై చేస్తున్న ఆరోపణలపై చూస్తూ ఊరుకోబోమని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు షేక్ సల్మాన్ పాషా హెచ్చరించారు. సోషల్ మీడియాలో సీతక్క పై జరుగుతున్న అసత్య ప్రచారం పై సల్మాన్ పాషా ఒక ప్రకటనను విడుదల చేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం... ఇసుకరాళ్ల రాజ్యం పేరుతో సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని పేర్కొన్నారు. జూన్ 24వ తేదీన బీఆర్ఎస్ అధికారిక సోషల్ మీడియా పేజీలో ఈ పోస్టులు పెట్టారానీ, నిరాధార ఆరోపణలు చేశారని, ఇది సరికాదని అయన పేర్కొన్నారు..కరోనాకాలంలో ఎవరికివారు అన్నట్టుగా ఉంటే సీతక్క మాత్రం మారుమూల పల్లెలకు సైతం వెళ్ళి ఆహారపదార్థాలు అందచేసిన మహా నాయకురాలు అనీ,సీతక్క నిరాండబరత, సామాన్యుల్లో సామాన్యురాలిగా కలిసిపోయే స్వభావమే ఆమెకు ప్రత్యేకతను తీసుకువచ్చింద అని తెలిపారు..నిత్యం ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నాయకురాలిపై ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసే టిఆర్ఎస్ సోషల్ మీడియా మీద సైబర్ క్రైమ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సిందిగా , ప్రజా పాలనలో ప్రజల కొరకు పనిచేసే ప్రజా నాయకుల మీద కాదు ప్రజా సమస్యల మీద ఇకనైనా బిఆర్ఎస్ నాయకులు దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు..

## ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న యువకుడు



**ఓదెల/ పెద్దపల్లి జులై 06(అక్షరం న్యూస్):** స్థానిక వివరాల్లోకి వెళ్తే ఓదెల మండలంలోని జీలకుంట గ్రామానికి చెందిన వంగల శ్రీకాంత్ రెడ్డి వయసు 35 తన భూమి రెండు ఎకరాల భూమిని కొంతమంది తమ పేరు మీద రిజిస్ట్రేషన్ అక్రమంగా చేసుకొని తమను కొంతకాలంగా ఇబ్బంది పెడుతున్నారని అదేవిధంగా గతంలో గ్రామంలో అనేక పంచాయతీలు నిర్వహించిన తమ తీరు మారకపోవడంతో కొంతమంది తమకు వ్యతిరేకంగా భూమి అక్రమంగా పట్టా చేసుకున్న వారికి వత్తాసు పలకడంతో పంచాయతీ నిర్వీర్యం జరిగిందని అదేవిధంగా గతంలో కూడా భూమి వివాదంలో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు తమపై దాడి చేయడం కూడా జరిగిందని ఈ క్రమంలో ఎవరికి చెప్పుకోవాలో ఏం చేయాలో అర్థం కాక మనోవేదన గురై కొంత కాలం కరీంనగర్లో గుమస్తాగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్న తరుణంలో ఈ వివాదం కొన్ని రోజుల క్రితం కోర్టులో వెళ్లడం జరిగిందని శనివారం రోజున కోర్టు నుండి నోటీసులు పంపడంతో నోటీసులు చూసి మనస్థాపానికి గురై మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని స్థానికులు తెలిపారు ఈ విషయం స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్య గల కారణాలను అడిగి తెలుసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం పంపించారు మృతుడి తల్లి వంగల సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జి అశోక్ రెడ్డి తెలిపారు.

## అధునాతన సాంకేతికతో పార్కులను అభివృద్ధి చేస్తాం

**- చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జులై 06/ అక్షరం న్యూస్ :** ప్రజలకు మెరుగైన వసతులు కల్పించి వారికి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం అరుణోదయ పార్కులో బోర్‌వెల్ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధునాతన సాంకేతికతను ఉపయోగించి నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో అన్ని పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అందరు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కొల్లూరు లక్ష్మి ప్రవళిక కిరణ్, గండిపేట మండల అధ్యక్షులు క్యాతం ఆశశోక్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు వినోద్‌కుమార్, వేణుగౌడ్, మహేందర్‌గౌడ్, శ్రీకాంత్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609